



# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL | ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి | ఆదివారం | 21-05-2023 | సంపుటి: 04 | సంచిక: 231 | పేజీలు: 4 | వెల: రూ 3-00

## రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్న బాబు



విశాఖ రాజధాని కాకుండా పుల్లలు

విసన్నపేట భూముల కబ్జాను నిరూపించాలి

మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సవాల్

విశాఖపట్టణం,మే20 : రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ ను ప్రతిపక్ష నేత చంద్రబాబు దెబ్బతీస్తున్నారని మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. అనకాపల్లిలో జరిగిన బహిరంగ సభలో అమరావతి రాజధానిగా ఉండాలని జనంతో చంద్రబాబు చెప్పించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. దీన్ని బట్టి చూస్తే చంద్రబా బు నాయుడుకి విశాఖప ట్నపై ఎంత ద్వేషం ఉందో అర్థమవుతుందని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమరావతిపై ఎప్పుడూ పక్కన పెట్టలేదని, దానిని కూడా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారని స్పష్టం చేశారు. ప్రజలు త్యాగాలు చేస్తే.. యోగాలు, భోగాలు అనుభవించే చంద్రబాబు నాయుడు రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని ఎప్పుడూ కోరుకోలేదని గడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల మీద చంద్రబాబు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉన్నాయని.. పేదలకు 2 లక్షల పదివేల కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రమంతా తిరుగుతూ మీటింగులు పెడుతున్న చంద్రబాబు నాయుడు 2024లో ఏం చేస్తాడో చెప్పకుండా పోతున్నాడని, ఆయనకు మేనిఫెస్టో మీద నమ్మకం లేదని మరోసారి నిరూపించుకు న్నాడన్నారు. చంద్రబాబు తనకు ముందు చూపు ఉందని నిన్న సభలో చెప్తుంటే విన్నాను. కానీ అది తప్పు. ఆయనకున్నది వెనక చూపు మాత్రమే. ఆ చూపుతోనే ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచాడు అని మంత్రి అమర్నాథ్ అన్నారు. 2014-19 మధ్య రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడికైనా ఒక సెంటు భూమైన పంచి పెట్టావా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లక్షల మందికి భూమి పంపిణీ చేయడమే కాకుండా అక్కడ ఇంటి నిర్మాణానికి అవసరమైన ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తోందన్నారు. ఇళ్ల స్థలాలను సమాధులుగా వర్ణిస్తున్న చంద్రబాబు నాయుడుకి వచ్చే ఎన్నికల్లో లబ్దిదారులే తగిన సమాధానం చెప్తారని అమర్నాథ్ అన్నారు. జీవీఎంసీ పరిధిలో 1,50,000 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి తమ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తే, చంద్రబాబు నాయుడు కోర్టుకు వెళ్లి ఆ కార్యక్రమానికి అడ్డు తగిలాడని.. ఇది పేదలపై ఆయనకున్న అభిమానానికి నిదర్శమని అమర్నాథ్ అన్నారు. విస్సన్నపేట గ్రామంలో 609 ఎకరాల భూమిని కబ్జా చేశానని చంద్రబాబు నాయుడు తనపై విమర్శ చేశారు. అంతేకాకుం డా ఆ కబ్జాని నిరూపిస్తా రని కూడా సవాలు విసిరారు. ఆ సవాలు స్వీకరించడానికి నేను సిద్ధంగా ఉన్నాను.అందులో అర సెంట్ భూమి నైనా నేను కానీ.. నా కుటుంబ సభ్యులు కానీ ఆక్రమించినట్లు నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి వైదొలుగుతాను. నిరూపించకపోతే లోకేష్ ను రాజకీయాల నుంచి తప్పిస్తావా? అని మంత్రి అమర్నాథ్ చంద్రబాబుకు ప్రతి సవాల్ విసిరారు. తప్పు చేయాల్సి వస్తే.. తన పీక తీసి పక్కన పెట్టుకుంటానే తప్ప, నీలాంటి అవినీతిపరుడుతో మాటలు అనిపించుకోనని చంద్రబాబుకు అమర్నాథ్ స్పష్టం చేశారు. మైకు పట్టుకోడానికి ఓపిక లేని చంద్రబాబుకు ఇంకా రాజకీయాలు ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో తన ప్రభ తగ్గుతోందని గమనించిన చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ను మళ్ళీ తెరమీదకు తీసుకు వస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచిన దెయ్యాలన్నీ అతనికి శతజయంతి ఉత్సవాలు నిర్వహించటం బాధాకరంగా ఉందని అన్నారు. ఎన్డీఏ కన్వీనర్ గా కేంద్రంలో చక్రం తిప్పానని చెప్పుకుంటున్న చంద్రబాబు ఆ సమయంలో ఎన్టీఆర్ కి ఎందుకు భారతరత్న ఇప్పించలేకపోయారని ఆయన ప్రశ్నించారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉ న్నప్పుడు కనీసం ఒక్క జిల్లాకైనా ఎన్టీఆర్ పేరు పెట్టారా అని ప్రశ్నించారు.

## ఉగ్రవాదం వీడితేనే పాక్‌తో మైత్రి : మోదీ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ మే 20 పొరుగుదేశమైన పాకిస్థాన్‌తో సంబంధాల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. పాక్‌తో సాధారణ సంబంధాలనే భారతదేశం కోరుకుంటోందని, అలా జరగాలంటే ఆ దేశం ఉగ్రవాదాన్ని వదిలిపెట్టాలని, అది ఆ దేశ భాద్యత అని అన్నారు. జపాన్‌లో జరుగనున్న జీ-7 సదస్సుకు హాజరయ్యేందుకు నరేంద్ర మోదీ హిరోమిషా చేరుకున్నారు. దీనికి ముందు 'నిక్కీ ఆసియా' ఫైనాన్షియల్ న్యూస్‌పేపర్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధాని ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. సరిహద్దు ఉగ్రవాదానికి పాకిస్థాన్ మద్దతిస్తోందని, ఉగ్రవాదం, శాంతి అనేవి ఒకే ఒరలో ఇమడవని భారతదేశం పదేపదే చెబుతూ వస్తోంది. ఇటీవల గోవాలో జరిగిన ఎస్‌సీఓ విదేశాంగ మంత్రుల సమావేశం గోవాలో జరిగినప్పుడు పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో హాజరైనప్పటికీ, భుట్టోకు, భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌కు మధ్య ఎలాంటి ద్వైపాక్షిక చర్చలు చోటుచేసుకోలేదు.కాగా, ప్రధానమంత్రి మోదీ తన ఇంటర్వ్యూలో చైనాతో సంబంధాల విషయంలోనూ పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. భారతదేశం ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని, అదే సమయంలో దేశ సార్వభౌమత్వం, గౌరవాన్ని కాపాడుకునేందుకు ఇండియా కట్టుబడి ఉంటుందని చెప్పారు. చైనాతో ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడాలంటే సరిహద్దు వివాదం విషయంలో శాంతియుత వాతావరణం ఉండేలా చూడాలని అన్నారు. పరస్పర గౌరవం, పరస్పర సున్నితత్వం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగానే ఇండో-చైనా మధ్య భవిష్యత్ సంబంధాలు ఆధారపడి ఉంటాయన్నారు. సాధారణ సంబంధాల పునరుద్ధరణతో ఆయా దేశాలతో పాటు యావత్ ప్రపంచానికి లబ్ధి చేకూరుతుందని అన్నారు.రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ వైఖరిపై సమాధానమిస్తూ, ఇండియా ఎప్పుడూ శాంతివైపే నిలబడుతుందన్నారు. రెండు దేశాల యుద్ధం వల్ల ఆహారం, ఇంధనం, ఎరువులు, నిత్యవాసరాల ధరలు పెరిగి జనం ఇబ్బందులకు గురవుతారని, అలాంటి వారికి అండగా నిలిచేందుకు భారత్ ముందుంటుందని అన్నారు. ఇరుదేశాలతో సమాన సంబంధాలు కొనసాగించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మోదీ చెప్పారు. జపాన్‌తో సంబంధాలను ప్రస్తావిస్తూ, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సహజ న్యాయం వంటివి రెండు దేశాలను దగ్గర చేశాయని అన్నారు. జీ-7 సదస్సులో కనెక్టివిటీ, సెక్యూరిటీ, ఆర్థిక భద్రత, ప్రాంతీయ వివాదాలు, వాతావరణ మార్పులు, ఆహార భద్రత, ఆరోగ్య భద్రతతో పాటు సైన్స్ అండ్ టెక్నాలజీపైనా ప్రధానంగా చర్చిస్తారని తెలిపారు.

## కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి హామీపై ఉద్యమానికి సన్నద్ధం కావాలి.

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు.




ఎమ్మిగనూరు మే 20 విభారె న్యూస్. చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి హామీపై ఉద్యమానికి సన్నద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు పిలుపునిచ్చారు. శనివారం సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు, సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు మాట్లాడుతూ ఎన్నికల ముందు అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చారు అన్నారు. కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమానత్వం ఇవ్వాలని, 62 సంవత్సరాల సర్వీసును వర్తింపచేయాలని, గ్రాటిటీ, పెన్షన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన ప్రతి హామీను అమలు చేశారని చెబుతున్న మంత్రులు సలహాదారులు తమ పాలనలో ఎంతమంది కార్మికులను రెగ్యులర్ చేశారు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ కొరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు పి రాజు ఎస్ ఆంటోనీ కే రాజు కే సురేష్ ఎం అబ్దుల్లా జె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబానికి కాంట్రిబూషన్ ఫండ్ చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్.

కర్నూలు మే 20 విభారె న్యూస్.జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న హోంగార్డు (హెచ్ జి నెం. 1153) మదన గోపాల్ కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ కోలుకోలేక అనారోగ్యంతో మృతి చెందారు.ఈ సంధర్బంగా శనివారం హోంగార్డు కాంట్రిబ్యూషన్ ఫండ్ రూ. 2 లక్షల చెక్కును జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ మృతి చెందిన హోంగార్డు భార్య నాగలక్ష్మమ్మ కు జిల్లా పోలీసుకార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో హోంగార్డు కమాండెంట్ - సదరన్ రీజియన్ ఎమ్. మహేష్ కుమార్, హోంగార్డు డిఎస్పీ బి. రాజ కుమార్, హోంగార్డు ఆర్ ఐ బి. శివారెడ్డి ఉన్నారు.



## మహిళలకు దిశా యాప్ పై అవగాహన కల్పించాలి.

జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్.

కర్నూలు మే 20 విభారె న్యూస్.మహిళా పోలీసుల జాబ్ చార్ట్ పై విడియో కాన్ఫరెన్స నిర్వహించిన జిల్లా ఎస్పీ.గ్రామ, వార్డు సచివాలయ మహిళా పోలీసుల జాబ్ చార్ట్ పై జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ జిల్లా పోలీసు కార్యాలయం నుండి శనివారం విడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసు స్టేషన్ పరిధులలోని గ్రామ, వార్డు సచివాలయలలో విధులు నిర్వహిస్తున్న మహిళ పోలీసులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మొదటి సారిగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా మహిళ పోలీసులను ఉద్దేశిస్తూ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళల రక్షణ కోసం ప్రతి సచివాలయం పరిది లో ఒక మహిళ పోలీసులను నియమించడం జరిగిందని, మీరు కూడా పోలీస్ వ్యవస్థలో ఒక భాగమన్నారు.ప్రతి ఒక మహిళ పోలీసు తమ సచివాలయం పరిధిలోని గ్రామ, పట్టణ మహిళలతో క్రమం తప్పకుండా మమేకమౌతూ, తద్వారా వారి యొక్క సమస్యలను తెలుసుకోవాలన్నారు. పై అధికారుల సహాయంతో పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. గ్రామాలలో వరకట్న వేధింపులు, బాల్యవివాహాలు, కుటుంబ తగాదాలు, స్మార్ట్ ఫోన్ వాడే ప్రతి స్త్రీ కి దిశ యాప్ గురించి అవగాహన పెంచాలన్నారు.తమ పరిధిలోని పాఠశాలలను క్రమంగా సందర్శించాలన్నారు. విద్యార్థినిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మొదలైన ఇతర విషయాలపై అవగాహన పెంచాలన్నారు.మహిళలు, బాలికలు లైంగిక దోపిడికి గురికాకుండా చూడాలన్నారు.అసాంఘిక కార్యకలాపాల పై నిఘా ఉంచుతూ ఆ సమాచారాన్ని పోలీసు అధికారులకు అందజేయాలన్నారు. మంచి సత్సంబంధాలు ఏర్పరచుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అలాగే మహిళా పోలీసులకు కేటాయించిన జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వర్తించాలన్నారు. మహిళా పోలీసుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. మహిళల భద్రత, రోడ్డు భద్రత, సైబర్ క్రైమ్, సఖి ఒన్ స్టాప్ సెంటర్, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్, ప్రభుత్వ పథకాల గురించి మహిళలకు అవగాహన కల్పించాలన్నారు.పోక్సో యాక్ట్,లైంగిక వేధింపుల చట్టం,బాల్యవివాహాల చట్టాల గురించి తెలుసుకుని అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహా లు జరగకుండా చూడాలన్నారు.ఈ విడియో కాన్ఫరెన్సులో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటాద్రి, డిపిఓ ఎఓ సురేష్ బాబు, సిఐలు, ఎస్సైలు, ఆయా గ్రామ, వార్డు సచివాలయాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.




## మెగా డిఎస్సీ హామీని విస్మరించిన జగన్

నిరుద్యోగులకు మొండిచేయి చూపారు

టిడిపి అధికారంలోకి రాగనే ఖాళీలు భర్తీ చేస్తాం

బనగానపల్లిలో ప్రవేశించిన లోకేశ్ పాదయాత్ర



నంద్యాల,మే20: ఎన్నికల ముందు మెగా డీఎస్సీ అన్న సిఎం జగన్ ఆ హామీ మర్చిపోయాడని టిడిపి యువనేత నారా లోకేశ్ విమర్శించారు. లక్షలు ఖర్చు చేసి ట్రైనింగ్ తీసుకొని నోటిఫికేషన్ రాక ఇబ్బంది పడుతున్న ఎంతో మంది యువకులు ఉన్నారని వెల్లడించారు. 'టీడీపీ హయాంలో డీఎస్సీ క్రమం తప్పకుండా నిర్వహించా మని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు, స్వయం ఉపాధి ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామన్నారు. రాయలసీమను మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చాలని టీడీపీ ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఆటో మొబైల్, ఎలక్ట్రానిక్స్ కంపెనీలు పెద్ద ఎత్తున ఏపీకి తెచ్చింది చంద్రబాబు. టీడీపీ అధికారం లోకి వచ్చిన వెంటనే పింక్ కాలర్ జాబ్స్... మహిళలకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం' అని లోకేశ్ వెల్లడించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర శనివారం బనగానపల్లి నియోజకవర్గంలో ప్రవేశించింది. బనగానపల్లి నియోజక వర్గం టంగుటూరులో యువనేతను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలిరావడంతో రోడ్లన్నీ కిక్కిరిసి పోయా యి. ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. పాదయాత్ర సందర్భంగా వివిధ వర్గాలతో మాట్లాడుతూ, వారి సమస్యలు తెలుసుకుంటూ లోకేశ్ ముందుకు సాగారు. ఉదయం నంద్యాల నియోజకవర్గం రాయపాడు క్యాంప్ సైట్ లో తటస్థ ప్రముఖులతో లోకేశ్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఎందుకు నివాళులు అర్పించారు అని కొంతమంది నన్ను అడిగారు, నేను వైఎస్ తీసుకున్న అన్ని నిర్ణయాలతో ఏకీభవించను. కానీ ఆయన ఏనాడూ రాష్ట్ర పరువు తీసేలా ప్రవర్తించలేదు. చంద్రబాబు తీసుకొచ్చిన ప్రాజెక్టులు అన్ని కొనసాగించారు, అందుకే ఆయనంటే గౌరవం' అని వివరించారు. ఇక, జగన్ రాష్ట్రం పరువు తీశాడని, దక్షిణాది బీహార్‌గా ఏపీని మార్చేశాడని విమర్శించారు. 'ఆఖరికి మీడియాపై కూడా జగన్ అండ్ కో దాడులకు తెగబడుతున్నారు. న్యాయవా దులు, టీచర్లు, డాక్టర్లు, కాంట్రాక్టర్లు ఇలా అందరూ జగన్ బాధితులే. టీచర్లను మద్యం షాపుల ముందు నిలబెట్టి అవమానించారు. తటస్థులంతా ఒకసారి ఆలోచించాలి. ఒక్క ఫాక్స్ కాన్ సంస్థను ఏపీకి తీసుకురావడానికి నేను ఎంతో కష్టపడ్డాను. ఇప్పుడు ఆ కంపెనీని తెలంగాణకు తరిమేశాడు జగన్. దీని వలన లక్ష మంది ఏపీ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు' అని లోకేశ్ తెలిపారు.

# సంపాదకీయం

ఆదివారం 21-05-2023

## ఏడేళ్లకే ముగిసిన 2 వేల నోటు కథ

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) సంచలన ప్రకటన చేసింది. రూ.2 వేల నోట్లను వెనక్కి తీసుకుంటామని శుక్రవారం వెల్లడించింది. 23వ తేదీ (మంగళవారం) నుంచి సెప్టెంబర్ 30 దాకా బ్యాంకుల్లో డిపాజిట్ లేదా ఎక్స్ఛేంజ్ చేసుకోవచ్చని సూచించింది. డిపాజిట్ విషయంలో ఎలాంటి లిమిట్ లేదని చెప్పింది. బ్యాంకుల్లో ఒకసారికి రూ.20 వేలు (10 నోట్లు) మాత్రమే ఎక్స్ఛేంజ్ చేసుకునేందుకు వీలుందని చెప్పింది. మరోవైపు లావాదేవీల సమయంలో వినియోగదారులకు రూ.2 వేల నోట్లను ఇవ్వొద్దని బ్యాంకులకు సూచించింది. బ్యాంకులకు ఈ మేరకు ప్రత్యేకంగా గైడ్‌లైన్స్ జారీ చేశామని, ప్రజలు ఎక్స్ఛేంజ్ లేదా డిపాజిట్ సౌకర్యాన్ని ఉచితంగానే ఉపయోగించుకోవచ్చని ఆర్‌బీఐ చెప్పింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని ఓ ప్రకటనలో తెలిపింది. నల్లధనాన్ని దాచుకునేందుకు పెద్ద నోట్లను ఉపయోగిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుందని తెలుస్తున్నది. 2018 ? 19లోనే ఆర్‌బీఐ రూ.2 వేల నోట్ల ప్రింటింగ్‌ను నిలిపేసింది. ప్రస్తుతం సర్క్యులేషన్‌లో కూడా చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. రూ.2 వేల నోటును లావాదేవీలకు పెద్దగా వినియోగించడం లేదని గమనించామని ఆర్‌బీఐ తెలిపింది. ఇతర డినామినేషన్లలోని నోట్ల స్టాక్.. ప్రజల కరెన్సీ అవసరాలను తీర్చడానికి సరిపోతుందని పేర్కొంది. “ఇతర డినామినేషన్లలోని నోట్లు తగిన పరిమాణంలో అందుబాటులోకి వచ్చాయి. రూ.2 వేల నోట్లను ప్రవేశపెట్టిన లక్ష్యం నెరవేరింది. అందుకే 2018–?19లో రూ.2 వేల నోట్ల ప్రింటింగ్ ఆపేశాం. ‘క్లీన్ నోట్ పాలసీ’లో భాగంగా రూ.2,000 డినామినేషన్ నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకోవాలని నిర్ణయించాం” అని పేర్కొంది. ప్రస్తుతం ఉన్న రూ.2 వేల నోట్లలో 89 శాతం దాకా 2017 మార్చికి ముందు ప్రింట్ చేసినవేనని చెప్పింది. వాటి జీవిత కాలం 4 నుంచి 5 ఏండ్లేనని తెలిపింది.రూ.2 వేల నోట్లను వెనక్కి తీసుకుంటామన్న ఆర్‌బీఐ ప్రకటనపై ప్రధాని మోడీ టార్గెట్‌గా కాంగ్రెస్ మండిపడింది. మన ప్రధాని ముందుగా నిర్ణయం తీసుకుని, తర్వాత ఆలోచిస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. 2016 నవంబర్ 8న తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయం తర్వాత ఆర్భాటంగా ప్రవేశపెట్టిన రూ.2000 నోట్లను ఇప్పుడు విత్ డ్రా చేసుకుంటున్నారని ట్వీట్ చేశారు. “నోట్ల రద్దు చేసిన కొన్ని రోజుల తర్వాత ఆర్‌బీఐ, కేంద్రం.. రూ.500 నోటును తిరిగి ప్రవేశపెట్టాయి. ఇప్పుడు రూ.వెయ్యి నోటును కేంద్రం మళ్లీ తీసుకొచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు” అని కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం అన్నారు. “రూ.2 వేల నోటు చెలామణీలో ఉంచేందుకు సరైన నోటు కాదు. మేం 2016 నవంబర్‌లోనే ఈ విషయం చెప్పాం. మేమే కరెక్ట్ అనే విషయం ఇప్పుడు నిరూపితమైంది. రూ. 500, రూ. 1,000 నోట్లను రద్దు చేయాలనే మూర్ఖపు నిర్ణయాన్ని కప్పిపుచ్చడానికి అతికించిన బ్యాండేజ్ లాంటిదే రూ.2,000 నోటు” అని ట్వీట్ చేశారు. “రూ.2 వేల నోటు ఎన్నడూ ‘క్లీన్’ నోటు కాదు. దీన్ని మెజారిటీ ప్రజలు ఉపయోగించలేదు. తమ నల్లధనాన్ని తాత్కాలికంగా దాచుకోవడానికి మాత్రమే చాలా మంది రూ.2 వేల నోట్లను ఉపయోగించారు'' అని ఆరోపించారు.2016లో మాదిరిగా ఇప్పుడు నోట్లను రద్దు చేయడం లేదని, రూ.2 వేల నోట్లను లావాదేవీలకు ఉపయోగించవచ్చని ఆర్‌బీఐ చెప్పింది. “రూ.2 వేల నోట్లు లీగల్ టెండర్‌గా కొనసాగుతాయి. అంటే వీటితో లావాదేవీలు జరపొచ్చు. రూ.2 వేల నోటును ఇస్తే తప్పనిసరిగా అంగీకరించాలి” అని స్పష్టం చేసింది. “2018 మార్చిలో రూ.2 వేల నోట్ల సర్క్యులేషన్ రూ.6.73 లక్షల కోట్లుగా ఉంది. 2023 మార్చి నాటికి రూ.3.62 లక్షల కోట్లకు తగ్గింది. 37.3 శాతం ఉన్న 2 వేల నోట్ల సర్క్యులేషన్ 10.8 శాతానికి పడిపోయింది” అని వివరించింది. 2016 నవంబర్ 8న రూ.వెయ్యి, 500 నోట్లను రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వాటిని బ్యాంకుల్లో డిపాజిట్/ ఎక్స్ఛేంజ్ చేసుకునేందుకు వీలు కల్పించింది. తొలుత కొత్త రూ.2 వేల నోట్లను ప్రవేశపెట్టింది. తర్వాత రూ.500, రూ.200, రూ.100, రూ.50, రూ.20, రూ.10 కొత్త నోట్లను తీసుకొచ్చింది. రూ.2 వేల నోట్లను ప్రవేశపెట్టి కేంద్రం ఏం సాధించింది? ఇప్పుడు విత్ డ్రా చేసుకోవడం ద్వారా ఏం సాధించబో తోంది. నోట్ల రద్దును పెద్ద విజయంగా ప్రకటించుకున్నారు. మరి ఇప్పుడు రూ.2 వేల నోట్లను ఎందుకు వెనక్కి తీసుకుంటున్నారు. ఇలాంటి నిర్ణయాలతో ప్రజలను ఎందుకు వేధిస్తున్నారనే ప్రశ్నకు కేంద్రం సమాధానం చెప్పాలి.ప్రజలు తమ దగ్గర ఉన్న రూ.2 వేల నోట్లను తమ ఖాతాల్లో డిపాజిట్ చేసుకోవచ్చని ఆర్‌బీఐ సూచించింది. లేదా ఏదైనా బ్యాంకు బ్రాంచ్‌లో ఇతర డినామినేషన్ నోట్ల (రూ.500, రూ.200, రూ.100..)తో ఎక్స్ఛేంజ్ చేసుకోవచ్చని చెప్పింది. బ్యాంకు కేవైసీ నిబంధనలు, చట్టాల ప్రకారం డిపాజిట్లపై ఎలాంటి పరిమితి లేదని చెప్పింది. బ్యాంకుల సాధారణ కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ఉండటానికి, రూ.20,000 వేల దాకా (10 నోట్లు) మాత్రమే ఎక్స్ఛేంజ్ చేసుకోవడానికి అనుమతి ఆర్‌బీఐకి చెందిన 19 రీజనల్ ఆఫీసుల్లో కూడా రూ.2 వేల నోట్లను ఎక్స్ఛేంజ్ చేసుకోవచ్చని చెప్పింది. ఇక బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల దగ్గర రోజుకు రూ.4 వేల (2 నోట్లు) దాకా ఎక్స్ఛేంజ్ చేసుకోవచ్చుంది.కొంత కాలంగా బ్యాంకుల్లో రూ.2000 నోట్లు చలామణీలో లేవు. 2016లో బ్లాక్ మనీని వెలికి తీసే లక్ష్యంతో పాత పెద్ద నోట్లు ఉపసంహరించి, రూ.2000 విలువైన నోటు తెచ్చామని కేంద్రం చెప్పింది. కానీ, బ్లాక్ మనీగా దాచి పెట్టుకోవడానికి రూ.2000 ఉపయుక్తంగా ఉందనే అభిప్రాయం వెల్లడైంది.ఆర్బీఐ డేటా ప్రకారం.. కొంత కాలంగా బ్యాంకుల్లో రూ.2000 నోట్లు చలామణీలో లేవు. 2016లో బ్లాక్ మనీని వెలికి తీసే లక్ష్యంతో పాత పెద్ద నోట్లు ఉపసంహరించి, రూ.2000 విలువైన నోటు తెచ్చామని కేంద్రం చెప్పింది. కానీ, బ్లాక్ మనీగా దాచి పెట్టుకోవడానికి రూ.2000 ఉపయుక్తంగా ఉందనే అభిప్రాయం వెల్లడైంది. ఆర్బీఐ వెల్లడించిన వివరాల ప్రకారం 2018 మార్చి నెలాఖరు నాటికి రూ.6.73 లక్షల కోట్లకు రూ.2000 నోట్ల చలామణి తగ్గిపోయింది. నాటి నుంచి 2023 మార్చి నెలాఖరు నాటికి రూ.3.62 లక్షల కోట్లకు పడిపోయింది.

# ఎమ్మెల్యే నుంచి పార్టీని కాపాడండి..

శ్రీకాకుళం, మే 20, అధికార వైసీపీలో అసమ్మతి మంటలు భగ్గుమంటున్నాయి. ఎమ్మెల్యే రెడ్డి శాంతిని వ్యతిరేకిస్తు ఓ వర్గం రోడ్డెక్కడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆమెకు వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ కేటాయించవద్దని బహిరంగంగా అల్టిమేటమ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారుతుంది. కాగా రెడ్డి శాంతి కుటుంబానికి తొలి నుంచి ఆ పార్టీ అధినేత సీఎం జగన్మోహన్ రెడ్డితో స్నేహసంబంధాలున్నాయి. రెడ్డి శాంతి వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ పాలవలస రాజశేఖర్ కుమార్తెగా జిల్లా వాసులకు పరిచయం. అంతకు ముందు రెడ్డి శాంతి భర్త నాగభూషణంతో జగన్ పార్టీ స్థాపించినప్పటి నుంచే సత్సంబంధాలున్నాయి. 2014లో శ్రీకాకుళం ఎంపీ టిక్కెట్ కేటాయించిన రోజే అందరికీ తెలిసింది. ఆ ఎన్నికల్లో ఓటమి పాలైన అనంతరం ఆమె పార్టీకి జిల్లా అధ్యక్షురాలు వంటి కీలక బాధ్యతలు తీసుకున్నారు. ఆమె సామాజిక వర్గం అధికంగా ఉన్న పాతపట్నం సెగ్మెంటు నుంచి 2019 ఎన్నికలో బరిలో దిగి విజయం సాధించారు. తొలి రెండేళ్లు ఆమె కేడర్ కు అందుబాటులో ఉండడం లేదని టాక్ నడిచింది. ఆమె భర్త నాగభూషణ్ అనారోగ్యంతో మరణించారు. తదుపరి రెడ్డి శాంతి పాతపట్నం సెగ్మెంటులో ఎక్కువగా ఉండడానికి ప్రయత్నం చేశారు. కరోనా సమయంలో జిల్లాలో మిగిలిన ఎమ్మెల్యేల కంటే పర్యటించారు. తరువాత గడప గడపకు కూడా ప్రజలలో కనిపిస్తున్నారు. అయినా సొంతింటిలో ఉన్న వర్గ పోరు రోజు రోజుకు రాజుకుంటుందే తప్ప చల్లారే పరిస్థితి కానరావడంలేదు. స్థానిక సంస్థల ఎన్నికలప్పటి నుంచి రాజుకున్న వర్గపోరు చాపకిందలా నీరులా సాగింది. రెడ్డి శాంతి కుమారుడు శ్రావణ్ హిరమండలం జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసి టీడీపీ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. జగన్మోహన్ రెడ్డి, పార్టీ క్రేజ్ ఏవీ కూడా ఆ ఎన్నికల్లో పనిచేయలేదు. అప్పటి నుంచే పార్టీకి బీటలు వారినా ఎమ్మెల్యేగా రెడ్డి శాంతి చక్కదిద్దుకోకపోగా ఆ పార్టీ జిల్లా నాయకత్వం కూడా సరిదిద్దలేదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కొత్తూరు, పాతపట్నం, హిరమండలం, మెళియాపుట్టి మండలాల్లో ఆమె బీ ఫారం జారీ చేయడానికే పరిమితమయ్యారు తప్ప ఆమె నిర్ణయించిన మేరకు కొందరిని ఎంపీపీ, వైఎస్ ఎంపీపీలు కూడ పీఠంపై కూర్చోబెట్టలేని పరిస్థితి ఏర్పడింది. అనంతరం కూడ ఆ సెగ్మెంటులో పోటాపోటీగా అధికార పార్టీలో నెలకుంటున్న కుమ్ములాటలకు చెక్ పడలేదు. ఓ వైపు నాన్ లోకల్ అంటు రెడ్డి శాంతిపై ముద్రపడగా, మరో వైపు తాజాగా సొంత పార్టీ శ్రేణులపై కేసులు పెడుతున్నారంటు ఏకంగా కొత్తూరు మండలంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం వైసీపీలో పెద్ద దుమారం రేపుతుంది. అధికార పార్టీకి చెందిన వ్యక్తి సోషల్ మీడియాలో చేసిన పోస్టుపై ఎమ్మెల్యే అనుచర వర్గం కొత్తూరు పోలీసు స్టేషన్లో ఇటీవల కేసు పెట్టారు. ఇది పెద్ద దుమారం రేపింది. ఇప్పటి వరకు ఎమ్మెల్యే రెడ్డి శాంతిపై వ్యతిరేకంగా పనిచేస్తున్న వర్గం నేరుగా రోడ్డెక్కి తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమైంది. బుధవారం కొత్తూరు మండలకేంద్రంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి వ్యతిరేకంగా అక్కడ వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీప్రసాద్ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జగన్ ముద్దు, రెడ్డి శాంతి వద్దు అంటు ఈ వివాదం వైసీపీలోనే కాకుండా జిల్లాలోనే సంచలనం రేకెత్తిస్తోంది. సొంతపార్టీలోని నేతలు, కార్యకర్తల మధ్య వర్గపోరు ముదిరి పార్టీ శ్రేణుల అసంతృప్తి సెగరాజుకుంది. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తీరుపై అసంతృప్తితో ఉన్న ఎంపీపీ, ఎంపీటీసీలను, సర్పంచ్లను, వార్డు మెంబర్లను, జడ్పీటీసీలను, పార్టీ సీనియర్ నాయకులను కొత్తూరు వైస్ ఎంపీపీ తులసీవరప్రసాద్ ఏకతాటిపైకి తీసుకు రావడంలో విజయం సాధించారు. ఇటీవలే కర్లేమ్మ గ్రామ పంచాయతీ నేతాజీ నగర్ కాలనీలో,ఎమ్మెల్యే రెడ్డి శాంతి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించగా స్థానిక నేతలు రాలేదు. కొత్తూరు, పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, ఎల్ఎన్ పేట మండలాల నుంచి ఆమెకు వ్యతిరేకంగా ఓ వర్గం నినాదాలు చేస్తు కొత్తూరు వెళ్లి ర్యాలీలో పాల్గోనడం రెడ్డి శాంతి అనుచరులకు అసలు మింగుడపడడంలేదు. అదే పార్టీలో ఉంటు ఎమ్మెల్యేపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన జిల్లా పార్టీ కనీసం స్పందించకపోవడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికలకు మరో ఏడాదే సమయం ఉండడంతో ఈ తరుణంలో ఈ గ్రూపుల గోల పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సొంతపార్టీ నేతలపైనే అక్రమ కేసులు బనాయించడపై అసమ్మతి వర్గం మండిపడుతుంది.

# మిస్సవుతున్న... వైసీపీ లాజిక్



విజయవాడ, మే 20, రాజధానిలో పేదలు ఉండకూడదా అని ప్రశ్నిస్తూ.. రాజదాని కోసం ల్యాండ్ పూలింగ్‌లో రైతులు ఇచ్చిన భూముల్లో సెంటు స్థలాలను ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తోంది. ప్రశ్నించిన విపక్షాలపై అదే ఎదురుదాడి చేస్తోంది. ఇంకా సుప్రీంకోర్టులోనూ అదే వాదన వినిపించింది. రాజధానిలో పేదలకు కేటాయించిన ఐదు శాతం భూముల్లోనే స్థలాలు ఇస్తున్నామని చెప్పింది. దీంతో న్యాయస్థానం కూడా తాము జోక్యం చేసుకోబోమని తెలిపింది. కానీ ప్రభుత్వ విధానం ప్రకారం ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ విశాఖ. మరి రాజధానిలో ఇళ్ల స్థలాలని సుప్రీంకోర్టుకు చెప్పడం ద్వారా అమరావతి రాజధానిగా ప్రభుత్వం అంగీకరించినట్లయిందన్న వాదన వినిపిస్తోంది. హైకోర్టు, సుప్రీంకోర్టులో రాజధానిలో పేదలకు స్థలాలు ఇస్తున్నామని ప్రభుత్వం చెప్పింది. రాజధానిలో పేదలకు చోటు లేదా అని వాదిందించింది. ఇదంతా రికార్డెడ్. ఈ కారణంగానే న్యాయస్థానాలు స్థలాల పంపిణీ విషయంలో జోక్యం చేసుకోబోమన్నాయి. అమరావతి అంశంపై హైకోర్టు తర్పుపై సుప్రీంకోర్టులో ప్రభుత్వం సవాల్ చేసింది. వచ్చే జూలైలో విచారణ జరగాల్సి ఉంది. అమరావతే రాజధాని అని ప్రభత్వమే అత్యున్నత న్యాయస్థానం ముందు ప్రభుత్వం స్థలాల విషయంలో స్పష్టం చేసింది. జూలైలో జరగబోయే విచారణలో అమరావతే రాజధాని అని పేదలకు భూములు పంచారు కదా అని సుప్రీంకోర్టు ప్రశ్నిస్తే ప్రభుత్వం ఏం చెబుతుందన్న ప్రశ్న న్యాయనిపుణుల నుంచి వస్తోంది. రాజధానిలో అందరూ ఉండాలని పేదలకు రైతులు ఇచ్చిన భూములు ఇచ్చి ఇప్పుడు మళ్లీ రాజధాని విశాఖ అంటే.. అక్కడ భూములు కేటాయిస్తారా అనే మౌలికమైన ప్రశ్న సహజంగానే వస్తుందని చెబుతున్నారు. అమరావతి కూడా రాజధానే .. విశాఖ ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ చేస్తాం అనే వాదన వినిపించడానికి అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే.. సుప్రీంకోర్టులో జరుగుతోంది మూడు రాజధానులపై విచారణ కాదు. సీఆర్డీఏ చట్టం అమలు, ప్రభుత్వ ఉల్లంఘనలపై జరుగుతోంది. ఒప్పందం ప్రకారం రాజధానిని అమరావతిలోనే నిర్మించాలి. రైతులకు ఒప్పందం ప్రకారం కల్పించాల్సిన ప్రయోజనాలు కల్పించాలి. వాటిని అమలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. వాటిని అమలు చేయకుండా రాజధానిపై వేరే చట్టాలు చేయలేరని రిట్ ఆఫ్ మాండమస్ ఇచ్చింది. అంతే కానీ మూడు రాజధానుల బిల్లు కూడా ఉపసంహరించుకున్నందున ఆ ప్రస్తావన అసలు ఉండదని న్యాయనిపుణులు అంచనా వేస్తున్నారు. అమరావతి కూడా రాజధానే అంటే చట్టప్రకారం చెల్లదు. సీఆర్డీఏ ఒప్పందం ప్రకారం రాజధాని అమరావతిగా నిర్ధారించారు. ఒప్పందం చేసుకున్నారు. దాన్ని అమలు చేయాలి. లేకపోతే ప్రభుత్వం ప్రజలకు.. ముఖ్యంగా రైతులకు ద్రోహం చేసినట్లే అని విపక్షాలు గుర్తు చేస్తున్నాయి. మొత్తంగా పేదల ఇళ్ల స్థలాల పేరుతో ప్రభుత్వం చేసిన వాదనలు.. అంతిమంగా ప్రభుత్వ వాదనకు వ్యతిరేకంగా.. అమరావతి రాజధానికి మద్దతుగా ఉన్నాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. జూలైలో జరిగే విచారణలో ఇదే ప్రభుత్వానికి ఇబ్బందిగా మారితే వ్యూహాత్మ తప్పిదం చేసినట్లే అవుతుందని న్యాయవర్గాలు చెబుతున్నాయి.

## కుప్పం..ఆపరేషన్ గజ సక్సెస్

తిరుపతి, మే 20, తమిళనాడులోని కృష్ణగిరిలో రెండు వారాల క్రితం, కుప్పంలో గత వారం రోజులుగా బీభత్సం సృష్టించిన రెండు ఏనుగులను తమిళనాడు అటవీశాఖ సిబ్బంది బంధించారు. తిరుపత్తూరు సమీపంలోని ఏలగిరి హిల్స్‌లో ఏనుగుల ఆచూకీ లభించడంతో గన్ సాయంతో మత్తు ఇంజెక్షన్ ఇచ్చి రెండింటిని బంధించారు. తిరువత్తూరు రూరల్ పరిధిలో రాకపోకలపై ఆంక్షలు విధించి ఏనుగులను అదుపులోకి తీసుకున్నారు తమిళనాడు అటవీశాఖ సిబ్బంది. ఆ తర్వాత.. రెండు ఏనుగులను విడదీసి తమిళనాడులోని హోసూరు రిజర్వ్ ఫారెస్ట్‌లో వేర్వేరు ప్రాంతాల్లో వదిలేశారు అటవీశాఖ సిబ్బంది.ఇక.. ఈ రెండు ఏనుగులు.. గత 15 రోజుల్లో తమిళనాడులో ఐదుగురిని, ఏపీలో ఇద్దరిని బలి తీసుకున్నాయి. ఈ నెల 6న కుప్పం మండలం మల్లానురు వద్ద ఉషా, శివలింగం అనే ఇద్దరిపై దాడి చేసి చంపాయి. కొద్ది నెలల క్రితం ఒడిశా నుంచి వచ్చిన ఆరు ఏనుగుల గుంపు కొంత కాలంగా చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో సంచరిస్తోంది. అయితే.. ఆ గుంపులోని నాలుగు ఏనుగులు కొద్ది రోజుల క్రితం కరెంట్ షాక్‌తో మృతి చెందగా.. మిగిలిన రెండు ఏనుగులు కుప్పంలోని తువ్వ కొండ వైపు వెళ్లిపోయాయి.

# పొత్తులకు ఓకే....

విజయవాడ, మే 20, ఆంధ్రప్రదేశ్ బీజేపీ నేతలు పొత్తులపై కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. గన్నవరంలో జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో ఎన్నికల సమయంలో పొత్తులపై నిర్ణయం తీసుకుంటామని మాజీ కేంద్ర మంత్రి , బీజేపీ సీనియర్ నేత పురంధేశ్వరి ప్రకటించారు. పొత్తులపై కేంద్ర నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని పురంధేశ్వరి ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులను జాతీయ నాయకులకు వివరిస్తున్నామన్నారు. పార్టీ అంతర్గత చర్చలను మీడియాకు తాను చెప్పలేనన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందన్నారు. అన్ని రంగాల్లో వైసీపీ సర్కార్ వైఫల్యం చెందిందని ఆమె విమర్శించారు. జగన్ సర్కార్ పై చార్జీషీట్లు నిర్వహిస్తున్న విషయాన్ని పురంధేశ్వరి తెలిపారు. గ్రామం నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రభుత్వ అవినీతిపై చార్జీషీట్ విడుదల చేస్తున్నామన్నారు. ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు కూడా పొత్తులపై కామెంట్లు చేశారు. పొత్తులపై చర్చ లేదని. అధిష్టానానికి అన్నీ వివరించామని స్పష్టం చేశారు. పొత్తు అంశం తాము చర్చించలేదని మరో క్లారిటీ ఇచ్చారు. జనసేనతో తమ పొత్తు కొనసాగుతుందని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికలకు ఎలా వెళ్లాలి అనేది అధిష్టానమే నిర్ణయిస్తుంది అని, పవన్ కళ్యాణ్ చేసిన సూచనలపై జాతీయ నాయకత్వం ఆలోచిస్తుందని జీవీఎల్ నరసింహారావు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎలా వెళ్లాలనేది అధిష్టానమే నిర్ణయిస్తుందని..మరి ముఖ్యంగా పవన్ కల్యాణ్ చేసిన సూచనలపై జాతీయ నాయకత్వం ఆలోచిస్తోందని తెలిపారు వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓటమే లక్ష్యంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పనిచేస్తున్నారు. తనకు ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదని రాష్ట్రం సంక్షేమమే ముఖ్యమని దాని కోసం తాను పనిచేస్తానని వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వను అని పదే పదే చెబుతున్నారు. దీని కోసం పొత్తుల గురించి కూడా పవన్ నెట్వర్క్ చేస్తున్నారు. పొత్తుల గురించి ప్రధానంగా ఏపీలో చర్చ జరుగుతోంది. ఇరు పార్టీల అధినేతలు ఎక్కడా క్లారిటీ ఇవ్వకపోయినా ప్రజల్లో మాత్రం వీరిద్దరి పొత్తు ఖరారు అనే అభిప్రాయం నాటుకుపోయింది. ఇక పోతే బీజేపీ పవన్ తో మా పొత్తు కొనసాగుతుందని స్పష్టం చేసింది. టీడీపీతో పవన్ పొత్తు పెట్టుకుంటే తాము జనసేనతో పొత్తులో ఉండం అని ఏపీ బీజేపీ నేతలు చెబుతున్నారు. కానీ పవన్ మాత్రం వైసీపీని గద్దె దించాలంటే టీడీపీతో పొత్తు అవసరమనే అభిప్రాయపడుతున్నట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో బీజేపీని కూడా ఒప్పించి పొత్తుతో కొనసాగాలని యోచిస్తున్నారు. అదే విషయాన్ని చెబుతున్నారు. ఈక్రమంలో బీజేపీ ఎంపీ జీవీఎల్ చేసిన వ్యాఖ్యలు పవన్ కల్యాణ్ అంటే బీజేపీ అధిష్టానినకి ఎంతటి గురి ఉందో అర్థమవుతోంది. ఏపీలో పొత్తుల గురించి..రాజకీయ పరిస్థితుల గురించి పవన్ కల్యాణ్ సూచనలను బీజేపీ జాతీయ వర్గం ఆలోచిస్తోందని చెప్పడం కీలకమైన మార్పుగా భావిస్తున్నారు.

# ఇట్లు...మీ విధేయుడు రాపాక...

రాజమండ్రి, మే 20, జనసేన పార్టీ ఏకైక ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు కుమారుడి పెళ్లి పత్రిక సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ పత్రికపై ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, భారతి దంపతుల ఫోటోను అచ్చు వేయించడంతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, నాగరత్నం దంపతుల కుమారుడి వివాహం జూన్ 7న రాత్రి ఒంటి గంటకు జరుగనుంది. శుభలేఖలపై ‘మాకు దైవ సమానులైన మా ప్రియతమ నాయకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, భారతమ్మ గార్ల ఆశీస్సులతో..’ అంటూ అచ్చు వేయించారు. జనసేన ఎమ్మెల్యే కుమారుడి పెళ్లి శుభలేఖపై వైఎస్సార్‌సీపీ అధినేత, సీఎం జగన్ ఫోటోను ముద్రించడం ఆసక్తికరంగా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు సైతం ఈ శుభలేఖను షేర్ చేస్తూ.. హర్షం వ్యక్తం చేస్తున్నారు.2019 అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన తరపున గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్. స్వయంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రెండు స్థానాల నుంచి పోటీ చేసి ఓడిపోవడంతో పాటు, ఆ పార్టీ తరపున పోటీ చేసిన ఇతర నాయకులందరూ ఓటమి పాలైన వేళ.. రాపాక గెలుపు సంచలనంగా మారింది. రాజోలు నుంచి ఎన్నికైన రాపాక.. గెలిచిన తొలినాళ్లలో అధికార పార్టీలో చేరేది లేదని తేల్చి చెప్పారు. జనసేనలో ఉంటే తానే నంబర్ 1 అని, అదే వైఎస్సార్సీపీలోకి వెళ్తే.. తన నంబర్ 152 అవుతుందని తనదైన శైలిలో చెప్పి నవ్వులు పూయించారు. దీంతో జనసైనికులు ఫుల్ ఖుషీ అయ్యారు.అయితే, ఆ తర్వాత రాపాక తీరు మారింది. అధికార పార్టీతో సన్నిహితంగా మెలగడం మొదలుపెట్టారు. వీలు కుదిరినప్పుడల్లా జగన్ పట్ల విధేయత చాటుకున్నారు. అంతేకాదు.. 2020 డిసెంబర్లో తన కుమారుడు వెంకట్రామ్‌ను జగన్ సమక్షంలో వైఎస్సార్సీపీలో చేర్పించారు.గతేడాది జూన్‌లో పి.గన్నవరం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ప్లీనరీ నిర్వహించింది.

# తిరుమలకు పోటెత్తున్న భక్తులు

తిరుమల, మే 20, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు నిత్యం కోట్లమంది తిరుమలకు వెళ్తుంటారు. శ్రీనివాసుడికి భక్తితో ముడుపులు, కానుకలు చెల్లిస్తారు. కోరిన కోరికలు తీర్చే ఆ వైకుంఠ వాసుడిని దర్శించుకుని జన్మ ధన్యమైందని భావిస్తారు. ప్రతిరోజు తిరుమలలోని ఆ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతూనే ఉంటుంది. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం రికార్డుస్థాయిలో 81,833 మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు, విద్యార్థులకు పరీక్ష ఫలితాల విడుదల నేపథ్యంలో భారీగా తిరుమలకు వస్తున్నారు. ఈ క్రమంలో చాలా రోజుల నుంచి తిరుమల కొండ కిటకిటలాడుతోంది.భక్తుల రద్దీ దృష్ట్యా శుక్రవారం ఆలయంలో స్వామివారి పూజా కైంకర్యాల నిర్వహణ పర్యవేక్షణకు ప్రత్యేకంగా అధికారుల బృందాన్ని ఈవో ధర్మారెడ్డి ఏర్పాటు చేశారు. దీంతో స్వామివారి అభిషేక సేవ పూర్తి అయ్యే సరికి గంటన్నర సమయం ఆదా అయింది. ఈ గంటన్నర సమయాన్ని భక్తుల సర్వదర్శనం కోసం టీటీడీ కేటాయించింది. దీనితో ఎన్నడూ లేని విధంగా శుక్రవారం రోజున శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 80 వేలు దాటింది. వేసవిలో భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకుని గురువారం తిరుప్పావడ సేవను కూడా ఏకాంతంగా నిర్వహించాలని టీటీడి నిర్ణయించింది.ఇదిలా ఉండగా వారి దర్శనం కోసం 29 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు.

## భార్య 3 వపెళ్లి... రెండో భర్త హత్య

మంచిర్యాల, మే 20, (న్యూస్ పల్స)మంచిర్యాల జిల్లా కేంద్రంలో పట్టపగలే కొందరు దుండగులు మహిళను నరికి చంపిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దళిత బస్తీ కింద ఇచ్చిన మూడు ఎకరాల భూమి విషయంలోనే మహిళను హత్య చేసినట్లు పోలీసులు తేల్చారు. ఆ మహిళను చంపింది రెండో భర్త, మామ, మరిదేనని గుర్తించారు. ఆమెను హత్య చేసిన ఆ ముగ్గురూ కోటపల్లి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఓ మహిళ దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో బైక్ పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు మహిళపై దాడి చేసి చంపేశారు. అందరూ చూస్తుండగానే మహిళపై కత్తులతో దాడి చేశారు. ఆ ముగ్గురు వ్యక్తులు టూ-19-ఇ-7695 బైక్ పై వచ్చి కత్తులతో నరికి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. మృతి చెందిన మహిళను రాజీవ్ నగర్ కాలనీకి చెందిన స్వప్న శ్రీ గా పోలీసులు తేల్చారు. బైక్ నంబర్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు. స్వప్నశ్రీ మొదటి భర్త చనిపోవడంతో వేల్పుల మధు అనే వ్యక్తిని రెండో పెళ్లి చేసుకుంది. కోటపల్లి మండలం వెంచపల్లిలో దళితబస్తీ కింద స్వప్న పేరుతో మూడెకరాల భూమి వచ్చింది. రెండో భర్తతో మనస్పర్థలు వచ్చి స్వప్న వేరే వ్యక్తితో మంచిర్యాలలో ఉంటోంది. తన పైరవీ వల్లే భూమి వచ్చిందని తన భూమి తనకు కావాలంటూ స్వప్నపై రెండో భర్త మధు ఒత్తిడి తెచ్చాడు. రెండో భర్త మధు, స్వప్న శ్రీ మధ్య భూమి విషయంలో కొంత కాలంగా వివాదం నడుస్తోంది. ఈ భూవివాదంపై పెద్దలను పిలిచి పంచాయితీ పెట్టించారు. మూడు నెలల్లో మూడు లక్షలు కడితే సగం భూమిని మధుకు రాసివ్వాలని పెద్దలు చెప్పి ఒప్పించారు. అప్పుడు సరేనన్న మధు.. ఆ తర్వాత మాట మారుస్తూ తనకే మొత్తం భూమి కావాలని స్వప్న శ్రీపై ఒత్తిడి తెచ్చాడు. రెండు లక్షలు, రైతు బంధు కింద వచ్చింది మరో లక్ష కడతానని చెప్పాడు. దానికి స్వప్న శ్రీ ససేమిరా అన్నది. దీంతో స్వప్నశ్రీపై మధు కక్ష పెంచుకుని అదను కోసం చూశాడు. ఇవాళ శుక్రవారం మధ్యాహ్నం రోడ్డుపై స్వప్న ఒంటరిగా చిక్కించుకుని మరో ఇద్దరితో కలిసి మధు స్వప్నను కిరాతకంగా కత్తులతో నరికి చంపాడు. తీవ్ర రక్తస్రావంతో స్వప్న ప్రాణాలు కోల్పోయింది. మధు, అతని సోదరుడు, తండ్రి ముగ్గురు కలిసి స్వప్నశ్రీని హత్య చేసినట్లు మృతురాలి మూడో భర్త ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారిస్తున్నారు. స్వప్న మృతదేహాన్ని మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు కేసులో పురోగతి సాధించారు. హత్య చేసిన వారు నేరుగా వెళ్లి కోటపల్లి పోలీస్ స్టేషన్ లో లొంగిపోయినట్లు సమాచారం. ఇక మూడో భర్తను సైతం మంచిర్యాల పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## భర్త సజీవదహనం లైవ్ లో చూసిన భార్య

హైదరాబాద్ మే 20, (న్యూస పల్స్)జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కమల ప్రసన్న నగర్‌లో ఈ నెల 10వ తేదీన మృతి చెందిన జిమ్ కోచ్ జయకృష్ణ కేసు మిస్టరీని పోలీసులు చేధించారు. అది పక్కా హత్యే అని తేల్చేశారు. అక్రమ సంబంధం నేపథ్యంలో మరో జిమ్ కోచ్ అడ్డాల చిన్న, మృతుడి భార్య దుర్గాభవానితో కలిసి హత్యకు పాల్పడినట్లు గుర్తించారు. హత్య అనంతరం అగ్నిప్రమాదంలో అతడు మృతి చెందినట్లు సీన్ క్రియేట్ చేశారు. కానీ జయకృష్ణ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేయగా చిన్న, దుర్గాభవానిల చీకటి బాగోతం బట్టబయలు అయ్యింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణా జిల్లా మట్లం గ్రామానికి చెందిన జయకృష్ణ, దుర్గభవానిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ముగ్గురు సంతానం. అతడు ఫ్యామిలీతో కలిసి హైదరాబాద్ వచ్చి.. జగద్గిరిగుట్ట పరిధిలో జిమ్ రన్ చేస్తున్నాడు. జయకృష్ణకు తోటి జిమ్ కోచ్ అయిన అడ్డాల చిన్నతో స్నేహం ఏర్పడింది. ఆ పరిచయంతో జయకృష్ణ ఇంటికి వచ్చి వెళ్లేవాడు చిన్న. ఈ క్రమంలోనే 2018 నుండి జయకృష్ణ భార్య దుర్గాభవానితో అక్రమ సంబంధం నెరపుతున్నాడు. ఈ నెలలో ఇల్లు ఖాళీ చేసి సొంత గ్రామానికి వెళ్ళిపోదాం అని నిశ్చయించుకున్నాడు జయకృష్ణ. కొద్దిరోజుల క్రితం భార్య పిల్లలను ఊరికి పంపించి వేశాడు. జయకృష్ణ ఉంటే తాము ఇక కలుసుకోలేమని, అతడిని అడ్డు తొలగించేందుకు చిన్న, దుర్గ భవానిలు పన్నాగం పన్నారు. ఈ నెల 10వ తేదీన జయకృష్ణకు ఫుల్లుగా మద్యం తాపించిన చిన్న, అతడు మత్తులోకి జారుకోగానే, బెడ్రూంలో మంచంపై పడుకోపెట్టి పెట్రోల్ పోసి నిప్పంటించి, అగ్నిప్రమాదంలో ప్రమాదవశాత్తూ మృతి చెందినట్లు పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపట్టి హత్యకు పాల్పడిన దుర్గాభవాని, చిన్నలను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు.అయితే నిందితుల విచారణలో దిమ్మతిరిగే విషయాలు వెలుగులోకి వచ్చాయి. భర్త సజీవ దహనం అవ్వడాన్ని వీడియో కాల్ లైవ్‌లో చూసి ఆనందించింది భార్య దుర్గాభవాని. పోలీసులకు దొర్కకుండా హత్య చేయాలని ప్రియుడికి పలు సలహాలు కూడా ఇచ్చినట్లు తెలిసింది.

## బ్యాంకుల ముందు క్యూ

ముంబై, మే 20, (న్యూస్ పల్స్)జనం వేలం వెర్రి అంటే ఇంతే. సెప్టెంబరు 30వ తేదీ వరకూ గడువు ఉన్నప్పటికీ రెండు వేల నోట్లను మార్చుకోవడం కోసం ప్రజలు క్యూ కట్టారు. బ్యాంకుల వద్ద బారులు తీరారు. రెండు వేల రూపాయల నోట్లను ఏటీఎం వద్ద జమ చేసేందుకు పెద్దయెత్తున క్యూ కట్టారు. తమ వద్ద ఉన్న పదో పరకో డబ్బులు మార్చుకునేందుకు సమయం ఉన్నప్పటికీ, రిజర్వ్ బ్యాంకు చేసిన ప్రకటనతో ఒక్కసారిగా జనం ఏటీఎంలపై పడ్డారు. బ్యాంకుల వద్ద... ఇక బ్యాంకుల వద్ద రెండు వేల నోట్ల మార్పిడికి కూడా ఖాతాదారులు పెద్ద సంఖ్యలో చేరారు. రోజుకు పదికి మించి రెండు వేల రూపాయలు నోట్లు మార్చుకోవడానికి వీలులేదన్న నిబంధనతో ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. బ్యాంకు సిబ్బంది రెండు వేల నోట్ల మార్పిడికి అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయకపోవడంతో పెద్ద పెద్ద క్యూ లైన్‌లు దర్శనమిస్తున్నాయి.

## చనిపోతున్నకోళ్లు... కొండెక్కిన చికెన్



హైదరాబాద్, మే 20, (న్యూస్ పల్స్)వాతావరణ పరిస్థితుల్లో మార్పుల వల్ల చికెన్ ధరలు ఆకాశాన్నంటున్నాయి. ఇటీవల రాష్ట్రంలో భారీ వర్షాలు పడగా.. గత వారం రోజులుగా ఎండలు భారీగా పెరిగాయి. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. దాదాపు 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు చేరుకుంటున్నాయి. వాతావరణంలో వచ్చే హెచ్చుతగ్గుల వల్ల కోళ్లు మృత్యువాత పడుతుండటంతో.. దీని ప్రభావం చికెన్ ధరలపై పడుతుందికేవలం నెల రోజుల వ్యవధిలోనే చికెన్ ధరలు బాగా పెరిగాయి. ఏప్రిల్ 1న కేజీ చికెన్ ధర రూ.154 ఉండగా.. ఇప్పుడు రూ.200కిపైగా చేరుకుంది. శుక్రవారం మార్కెట్‌లో స్కిన్‌తో కూడిన చికెన్ ధర కేజీ రూ.213 ఉంది. ఇక స్కిన్‌లెస్ చికెన్ ధర నెల క్రితం కేజీ రూ.175 ఉండగా.. ఇప్పుడు రూ. 243కు చేరుకుంది. ఏప్రిల్ 1న రూ.84గా ఉన్న ఫామ్ చికెన్.. గురువారం నాటికి రూ.125కు పెరిగింది.స్కిన్‌తో కూడిన చికెన్ ధర ఏప్రిల్ 1న రూ.154, ఏప్రిల్ 15న రూ.175, మే 1న రూ.186 ఉండగా.. మే 18 నాటికి రూ.213కి పెరిగింది. ఇక స్కిన్‌లెస్ చికెన్ కేజీ ధర ఏప్రిల్ 1న రూ.175, ఏప్రిల్ 15న రూ.200, మే 1న రూ.211, మే 18న రూ.243గా ఉంది. ఫామ్ చికెన్ ధర ఏప్రిల్ 1న రూ.84, ఏప్రిల్ 15న రూ.95, మే1వ తేదీన రూ.106 ఉండగా.. మే 18వ తేదీకి రూ.124కి చేరుకుంది. వాతావరణంలో ఆకస్మిక మార్పుల వల్ల కోడిపిల్లల్లో 40 నుంచి 60 శాతం మరణాలు జరుగుతున్నాయని, చికెన్ ధరలు పెరగడానికి ఇదే కారణమని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. కోళ్ల ఫీడ్, రవాణా ఖర్చులు కూడా భారీగా పెరిగాయని, ధరలు పెరగడానికి అది కూడా ఒక కారణమని చెబుతున్నాయి. ప్రతి ఏడాది కూడా వేసవిలో చికెన్ ధరలు పెరుగుతూ ఉంటాయి. ఇప్పుడు కూడా అదే కంటిన్యూ అవుతుందని అంటున్నారు.చికెన్ ధరలు క్రమక్రమంగా పెరుగుతుండటం నాన్ వెజ్ ప్రియులకు మింగుడుపడటం లేదు. ఆదివారం వచ్చిందంటే చాలు.. చికెన్ షాపుల ముందు నాన్‌వెజ్ ప్రియులు క్యూ కడతారు. మిగతా రోజుల్లో కూడా నాన్ వెజ్ విక్రయాలు భారీగా జరుగుతూ ఉంటాయి. ఇప్పుడు చికెన్ ధరలు భారీగా పెరగడంతో కొంతమంది తక్కువ మొత్తంలో కొనుగోలు చేస్తోన్నారు. రేట్లు భారీగా ఉండటంతో కొంతమంది సామాన్యులు కొనుగోలు చేసేందుకు కూ?డా వెనకడుగు వేస్తోన్నారు.

## కవితక్క..పార్లమెంటా... అసెంబ్లీకా



నిజామాబాద్, మే 20, (న్యూస్ పల్స్)నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి పెద్ద దిక్కు ఎమ్మెల్సీ కవిత. ఆమె నాయకత్వంలో జిల్లాలో టీఆర్ఎస్ పార్టీకి గత రెండు ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ మంచి ఫలితాలు వచ్చాయి. 2018 ఎన్నికల్లో ఎమ్మెల్సీ కవిత కీలక పాత్ర పోషించారు. మంచి రిజల్ట్ రావటంలో కవిత కృషిచేశారని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు చెబుతారు. కవితపై లిక్కర్ స్కాం ఆరోపణలు రావటంతో జిల్లాకు ఆ మధ్య రావటం తగ్గించారు కవిత. ఇటీవల పార్లమెంట్ పరిధిలో కవిత పర్యటనలు ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో జోష్ నింపుతున్నాయి. ఇటీవల జగిత్యాల పర్యటన, నిజామాబాద్ పర్యటనలతో క్యాడర్ ఉత్సహంతో ఉంది. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీకి కీ రోల్ పోషిస్తున్నారు కవిత. పార్టీ బలోపేతానికి తొలి నాళ్ల నుంచి కవిత ఎంతో చేశారు. ఇక రాబోయే ఎన్నికల్లో కవిత ఎంపీగానా లేక ఎమ్మెల్యేగా పోటీ చేస్తారా అన్నచర్చ జిల్లా బీఆర్ఎస్ సర్కిల్ లో జోరుగా సాగుతోంది. ఆ మధ్య కవిత అసెంబ్లీ నుంచి పోటీ చేస్తారన్న ప్రచారం జరిగింది. కానీ కవిత ఇటీవలి కాలంలో అటు జగిత్యాలలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనటం... ఇటు నిజామాబాద్ లో పలు కార్యక్రమాల్లో కవిత పాల్గొనటంతో ఇక మళ్లీ ఎంపీగానే పోటీ చేస్తారన్న చర్చకూడా జరుగుతోంది. అయితే పసుపు బోర్డు హామీతో గత ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన అరవింద్ ఆ హామీ నెరవేర్చలేదు. అరవింద్ హామీ ఏమైందన్నదానిపై ఇటీవల జిల్లాలో పసుపు రంగు ప్లేక్సీలతో పసుపు బోర్డు ఏమైంది ఎంపీగారు అని ప్లేక్సీలు వెలిశాయి.గత ఎన్నికల్లో కవిత ఓట్లు ఏ మాత్రం తగ్గలేదు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన మాదిరే గత పార్లమెంట్ ఎన్నికల్లో కూడా వచ్చాయి. అయితే 175 మంది నిజామాబాద్ ఎంపీ స్థానానికి పోటీ చేశారు. ఇందులో 150 మందికి పైగా పసుపు బోర్డు కోసం రైతులు పోటీ చేశారు. దీంతో కొన్ని ఓట్లు కవితకు మైనస్ అయ్యాయ్. కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ అంతగా పట్టించుకోలేరన్న వాదన ఉంది. కొంత కాంగ్రెస్ ఓట్లు చీలటంతో అరవింద్ కు ప్లస్ గా మారిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కవిత ఎంపీగా ఉన్నప్పుడు నిజామాబాద్ జిల్లాలో అనేక కార్యక్రమాలు చేశారు. బీడీ కార్మికులకు ఫించన్ ఇప్పించటంతో... సెంట్రల్ ఫండ్స్ నుంచి వికలాంగులకు బ్యాటరీ వెహికిల్స్ ప్రొవైడ్ చేయటం, ఆశా వర్కర్లకు జీతాలు పెంచటంలో కవిత కృషి ఉందని... లక్కంపల్లి సెజ్ కంపెనీలను తీసుకొచ్చారని చెప్పుకుంటారు. పసుపు బోర్డు కోసం కవిత ఎంతో కృషి చేశారు. మహిళల్లో కవితకు మంచి ఆదరణ ఉంది. ఈ పరిస్థితుల్లో కవిత వచ్చే ఎన్నికల్లో తిరిగి పార్లమెంట్ కు పోటీ చేస్తారన్న ప్రచారం జోరందుకుంది. అటు ఎంపీ అరవింద్ కు కూడా కవిత సవాల్ విసిరారు. అరవింద్ ఎక్కడ పోటీ చేసినా వెంటబడి మరీ ఓడిస్తానని ప్రెస్ మీట్ లో కుండబద్దలు కొట్టారు ఎమ్మెల్సీ కవిత. మరోవైపు పసుపు బోర్డు హామీ నేరవేర్చటంలో ఎంపీ అరవింద్ విఫలమయ్యారన్న భావన ఆర్మూర్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల్ నియోజకవర్గాల పసుపు రైతుల్లో ఉంది. ఈ క్రమంలో ఆ నియోజకవర్గాల ప్రజలు ఇప్పుడు మళ్లీ కవిత వైపే మొగ్గుచూపుతున్నారన్న ప్రచారం ఉంది. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ గా దేశ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వడంతో ఎమ్మెల్సీ కవిత పాత్రను దేశ రాజకీయాల్లో వినియోగించుకోవాలని సీఎం కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఎంపీగా చేసిన అనుభవం కవిత సొంతం. వివిధ పార్టీ నాయకలకులతో కవితకు మంచి సంబంధాలున్నాయి. దీంతో సీఎం కేసీఆర్ కూడా కవితను ఎంపీగా మరోసారి పార్లమెంట్ కే పంపేందుకే మొగ్గుచూపుతన్నట్లు తెలుస్తోంది. అయితే జిల్లా బీఆర్ఎస్ శ్రేణులు మాత్రం కవిత ఎంపీగా పోటీ చేసినా ఎమ్మెల్యేగా పోటీ చేసినా... తాము భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## జీవో 111 రద్దు సాధ్యమేనా

హైదరాబాద్, మే 20, (న్యూస్ పల్స్) హైదరాబాద్ అభివృద్ధికి ప్రతిబంధకంగా ఉన్న జీవో నెంబర్ 111ను రద్దు చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. వెంటనే హైదరాబాద్ చుట్టూ మరో నగరం వెలుస్తుందని ప్రచారం ప్రారంభమయింది. అయితే గత ఏడాది ఏప్రిల్‌లోజరిగిన కేబినెట్ భేటీలోనూ జీవో నెంబర్ 111ను రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అప్పుడు నిర్ణయం తీసుకుంటే.. ఇప్పుడు ఎందుకు మళ్లీ రద్దు చేయాల్సి వచ్చింది ? అప్పుడు రద్దు చేయలేకపోతే ఇప్పుడు ఎలా చేస్తారు ? ఇది చాలా మందికి వస్తున్న సందేహం. నిజానికి ఈ జీవో రద్దు సుప్రీంకోర్టు దగ్గర ఉందని నిపుణులు చెబుతున్నారు. గండిపేట, హిమాయత్ సాగర్ జంట జలాశయాల పరిరక్షణ కోసం జీవో నెంబర్ 111ని జారీ చేశారు. ఈ జలాశయాల చుట్టూ పది కిలోమీటర్ల పరిధిలో కాలుష్యం కారక పరిశ్రమలు, భారీ హోటళ్లు, నివాస కాలనీలు, ఇతర కాలుష్య కారక నిర్మాణాలపై నిషేధం విధిస్తూ 1994లో తొలుత జీవో నం. 192ను తీసుకొచ్చింది. దీనికి కొన్ని సవరణలు చేస్తూ 1996 మార్చి 8న అప్పటి ప్రభుత్వం జీవో 111ను తెచ్చింది. ఈ రెండు జలాశయాల పరిరక్షణ కోసం కొన్ని ఆంక్షలను అమలు చేస్తున్నారు. మొత్తం 84 గ్రామాలు దీని పరిధిలో ఉన్నాయి. క్యాచ్మెంట్ పరిధిలో వేసే లే అవుట్లలో 60శాతం ఓపెన్ స్థలాలు, రోడ్లకు వదలాలి. అక్కడ వినియోగించే భూమిలో 90శాతం కన్జర్వేషన్ కోసం కేటాయించాలి. అప్పట్లో హైదరాబాద్‌కు గండిపేట , హిమాయత్ సాగర్ జలాలే కీలకం. అందుకే వాటి పరిరక్షణకు జీవో తెచ్చారు. కృష్ణా, గోదావరి జలాలు అందుబాటులోకి రావడంతో గండిపేట , హిమాయత్ సాగర్ జంట జలాశయాలపై ఆధారపడడం తగ్గిందని ప్రభుత్వంచెబుతోంది. అందువల్ల జీవో 111ని ఎత్తివేయాలని ప్రజలు కోరుతున్నారు. గండిపేట, హిమాయత్ సాగర్ జలాశయాల చుట్టూ ఆంక్షల కారణంగా.. ఆ ప్రాంతాల్లో పెద్దగా అభివృద్ధి జరగడం లేదు. మిగతా ప్రాంతాలతో పోల్చితే భూముల ధరలు కూడా తక్కువగానే ఉన్నాయి. 111 జీవోను రద్దు చేస్తే తమ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని.. భూముల ధరలు కూడా పెరుగుతాయని అంటున్నారు. చాలా కాలంగా ఈ డిమాండ్ ఉంది. జీవో నెంబర్ 111 పరిధిలోని గ్రామాల పాలకవర్గాలు జీవోను రద్దు చేయాలని కోరుతూ.. గతంలో పలుమార్లు తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాయి. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందే ఎన్నికల ప్రచారంలో 111 జీవోని రద్దు చేస్తామని చెబుతూ వస్తున్నారు. అధికారంలోకి వచ్చాక 2016లో ఐఏఎస్ లు ఎస్పీ సింగ్ ,ఎస్కే జోషి, దాన కిషోర్ లతో ఓ కమిటీ ఏర్పాటు చేశారు. కానీ ఏమీ తేల్చలేకపోయారు. 2018 మార్చి 11న ఎన్నికల సందర్భంగా 111 జీవోను ఎత్తేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. అయితే.. 1999లోనే పరిశ్రమ ఏర్పాటుకు ఓ వ్యక్తి ప్రయత్నిస్తే.. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సుప్రీం కోర్టు వరకు వెళ్లింది. అప్పుడే ప్రికాషనరీ ప్రిన్సిపుల్ కింద డివిజన్ బెంచ్ చాలా స్పష్టమైన తీర్పునిచ్చింది. 111 జీవోని ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం తనకు అనుకూలమైన వారికి మేలు చేసేలా చేయరాదని తెలిపింది. కేవలం తాగునీటి ఎద్దటి తీరిందని రద్దు చేసే అవకాశాలు లేవని. ఇంకా చాలా అంశాలు చూడాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు.ఈ జీవో పరిధిలో దాదాపు 538 చదరపు కిలోమీటర్ల భూమి ఉంది. ఈ జీవో తీసేస్తే దాదాపు లక్షా 32 వేల ఎకరాల భూమి అందుబాటులోకి వస్తుందని ఒక అంచనా. ఈ భూమిలో ప్రభుత్వానికి చెందినదే 18 వేల ఎకరాలకు పైగా ఉంది. దీంతో హైదరాబాద్ విస్తరణ అవకాశం బాగా పెరుగుతుంది. ఇక ప్రైవేటు భూముల్లో జరిగే రియల్ ఎస్టేట్ వ్యాపారం గురించి చెప్పాల్సిన పని లేదు. కానీ కేసీఆర్ రెండు సార్లు కేబినెట్ సమావేశంమలోనేనిర్ణయించారంటేనే.. రద్దు సాధ్యం కాదని అర్థమని.. ఎక్కువ మంది నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## కేంద్ర మంత్రి నోట... అంబలి మాట

### చిరుధాన్యాల అవగాహన పత్రం విడుదల

రంగారెడ్డి మే 20, (న్యూస్ పల్స్) పార్లమెంట్ ప్రవాస్ యోజనలో భాగంగా మరియు వివిధ కార్యక్రమాలకు షాద్ నగర్ నియోజకవర్గానికి వచ్చిన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు మహేంద్ర నాథ్ పాండే, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి కు బిజెపి షాద్ నగర్ నియోజకవర్గం నాయకులు మరియు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. షాద్ నగర్ రైల్వే స్టేషన్ రోడ్డు లో వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్ లో మేధావులు మరియు వివిధ సామజిక వర్గాల ప్రతినిధులతో సమ్మేళనం జరిగింది.ఈ సందర్భంగా కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్ర నాథ్ పాండే చిరుధాన్యాలపై అవగాహన కలిగించే కరపత్రాన్ని కేంద్ర ప్రభుత్వాల పథకాల పుస్తకాన్ని విడుదల చేశారు..అదేవిధంగా వివిధ సామాజిక సంఘాల నాయకులు కేంద్రమంత్రి మహేంద్ర నాథ్ పాండే గారికి వివిధ సామాజిక వర్గాల, సంఘాల ప్రతినిధులు నేతలు అభివృద్ధి గూర్చి, సమస్యల పైన వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంలో గిరిజననాయకులు దివిజా నాయక్, మోహన్ సింగ్ నాయక్ , లష్కర్ నాయక్, కిషన్ నాయక్ , షాద్నగర్ శివారులో ఉన్న చౌడమ్మగుట్ట చౌడమ్మ యాడి ఆలయాన్ని ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని పిటిషన్ ని అందజేశారు.ఈ కార్యక్రమంలో షాద్నగర్ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు, వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు మేధావులు ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వందే భారత్ రైలు లో విషాదం

### గుండెపోటుతో వ్యక్తి మృతి

నల్గొండ మే 20, (న్యూస్ పల్స్) వందే భారత్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో ఓ వ్యక్తి గుండెపోటుకు గురయ్యాడు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ట్రైన్ ను నల్గొండ జిల్లా మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో నిలిపి ఆ వ్యక్తిని మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఆ వ్యక్తి మృతి చెందాడు.సికింద్రాబాద్ మిర్పేటకు చెందిన 72 సంవత్సరాల ప్రభాకర్ అనే వ్యక్తి తన మనవరాలు పుట్టు వెంట్రుకల మొక్కు కోసం కుటుంబ సభ్యులతో కలసి తిరుపతికి బయలుదేరారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి వందే భారత్ ఎక్స్ప్రెస్ రైల్లో ప్రయాణిస్తుండగా నల్లగొండ దాటిన తర్వాత గుండె నొప్పిగా ఉండటంతో మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో అత్యవసరంగా ట్రైన్ ను నిలిపివేశారు. అప్పటికే ట్రైన్ లో పలువురు ప్రయాణికులు ప్రభాకర్కు సి పి ఆర్ చేసి హుటాహుటిన అంబులెన్స్ లో మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రభాకర్ తుది శ్వాస విడిచారు.

## పొంగులేటి చేరికపై ఉత్కంఠ

ఖమ్మంమే 20, (న్యూస్ పల్స్) మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏ పార్టీలోకి వెళతారు అన్నది తర్వాత... ఆయన ఎక్కడ పోటీ చేస్తారన్నదే కావాలి అంటూ ఆయన అభిమానులు మల్లగుల్లాలు పడుతున్నారు.గత కొంత కాలంగా మీడియా ఇంటర్వ్యూలతో కొనసాగుతున్న పొంగులేటి జర్నీ ఖమ్మం ఆత్మీయ సమావేశంతో హైప్ కు చేరే అవకాశం ఉంది. ఖమ్మంలో ఇప్పటికే పాగా వేసిన రవాణా శాఖ మంత్రిని ఢీ కొట్టే సమర్ధుడు కానరాని దూరంగా ఉన్నారు.అజయ్ కుమార్ ను ఢీ కొట్టే సత్తా పొంగులేటికి తప్ప మరెవరికీ లేదని పొలిటికల్ కారిడర్ లో ఫిక్స్ అయింది.దీంతో ఖమ్మం వెరీ హాట్ గురూ అనే రేంజ్ లోకి వెళ్లింది.రాష్ట్రంలో అత్యంత ఖరీదైన10 నియోజకవర్గాలలో ఖమ్మం ఒకటిగా నిలవనుంది.దీంతో ఖమ్మం వైపు అందరి దృష్టి పడింది. తాజాగా ఖమ్మం గుమ్మంలో పొంగులేటి ఆత్మీయ సమావేశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ఖమ్మంలో జరిగే ఆత్మీయ సమావేశంలో ఖమ్మం బరిలో నిలిచేది ఎవరూ అన్న క్లారిటీ వస్తుందని పొంగులేటి అభిమానులు అంచ వేస్తున్నారు.బిఆర్ఎస్ నుంచి బహిష్కరణకు గురైన తరువాత పొంగులేటి స్వరం మరింత పెరిగింది. ఏ పార్టీలో చేరతారనే క్లారిటీ ఇవ్వకపోవడంతో ఆయన వెంట నడిచే నేతల్లో కొంత అసహనం పెరిగిం.ఆలస్యం అమృత విషమని ఆయన అనుయాయులు ఖరాఖండిగా తేల్చి చెబుతున్నా...అయిదు నెలల అమూల్యమైన కాలం గడిచిపోయింది. గతంలో ఉన్న ఆసక్తిని ఇప్పుడు కనపర్చడం లేదు. పార్టీ మారినప్పుడు చూద్దాంలే అన్న ధోరణి కనబరుస్తున్నారు ఆయన వెన్నంటి ఉండే అనుచరులు. ఖమ్మంలో ఆదివారం జరగనున్న ఆత్మీయ సమ్మేళనం పట్ల సర్వత్రా ఆసక్తి నెలకొంది.పార్టీ చేరిక తేల్చకపోయినా... ఖమ్మం నియోజకవర్గం నుంచి బరిలో నిలిచే అంశంలో అయినా బరాబర్ గా తేలుస్తారా...అన్న ఆసక్తి ప్రస్తుతం నెలకొంది. ఇప్పటికే పలు నియోజకవర్గాలలో పొంగులేటి తన అభ్యర్థులను ప్రకటించారు. జనరల్ స్థానాల విషయంలో ఎందుకు తేల్చుకోలేకపోతున్నారని ఆయన ప్రత్యర్థులు ప్రశ్నిస్తున్నారు.పొంగులేటి ఆత్మీయ సమావేశంపై అన్ని పార్టీలు దృష్టి కేంద్రీకరించారు.

## బీజేపీ కి అధికారం ఖాయం

ఖమ్మం మే 20, (న్యూస్ పల్స్) రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారంలో రాబోతుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు అన్నారు.ఖమ్మం నగరంలోని శ్రీ శ్రీ శ్రీ హోటల్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతుందని,రాష్ట్రంలో యూనివర్సిటీలన్నీ నిరుద్యోగ కేంద్రాలుగా మారాయన్నారు.నోటిఫికేషన్ పేరుతో ఆరు నెలల గా 8 నోటిఫికేషన్లు వేశారు కానీ పేపర్ లీకేజీ పేరుతో తెలంగాణ ప్రభుత్వం నాలుగు నోటిఫికేషన్లు రద్దు చేసిందన్నారు.తెలంగాణ ఏర్పడింది నీళ్లు, నిధులు, నియమకాలు, కోసం కానీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, నిరుద్యోగులకు బరోసా కల్పిస్తూ మూడు డిపాండ్లతో బీజేపీ పార్టీ మార్చి తీసుకోవడం జరిగిందని,ఈనెల 27న ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ మార్చిన నిర్వహించబోతున్నామని ,ఈనెల 27 న నిరుద్యోగ మార్చ్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, గరికపాటి మోహన్ రావు, పొంగిలేటి సుధాకర్ రెడ్డి పాల్గొంటారని,ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ను బర్తరఫ్ చేయాలని,సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి... పేపర్ లీకేజ్ వల్ల నష్టపోయిన నిరుద్యోగులకు పరిహారంగా లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# మీకు 'హై బిపి' సమస్య ఉందా? ఈ రసం బిపి నార్మల్ గా ఉండటానికి త్రాగాలి ...




నేడు అధిక రక్తపోటు అత్యంత సాధారణ జీవనశైలి వ్యాధులలో ఒకటిగా మారింది. అధిక రక్తపోటు సాధారణంగా వృద్ధులను ప్రభావితం చేస్తుంది. కానీ ఇప్పుడు యువతలో కూడా సమస్య పెరిగింది. ఈ పరిస్థితికి శాశ్వత పరిష్కారం లేనప్పటికీ, అధిక రక్తపోటు సమస్యను ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు ఆహారపు అలవాట్ల ద్వారా నిర్వహించవచ్చు.ధమనుల గోడలకు వ్యతిరేకంగా రక్తం యొక్క శక్తి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు రక్తపోటు. ఫలితంగా రక్తప్రవాహంలో ప్రతిష్టంభన ఏర్పడి రక్త నాళాలపై ఎక్కువ ఒత్తిడి తెస్తుంది. ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే, ఈ పరిస్థితి స్ట్రోక్‌కు కూడా దారితీస్తుంది. అందుకే అధిక రక్తపోటు ఉన్నవారు దీన్ని నిర్వహించడానికి వైద్యుడిని సంప్రదించాలి. అదే సమయంలో మీరు తినే ఆహారాలలో చిన్న మార్పులు చేయడం ద్వారా ఈ పరిస్థితిని బాగా నిర్వహించవచ్చు.పండ్లు మరియు కూరగాయలు అధిక రక్తపోటు సమస్యను నిర్వహించడానికి ఆహారంలో పండ్లు మరియు కూరగాయలు బాగా సహాయపడతాయి. సరైన నిపుణుడిని కలుసుకుని, ఏ ఆహారాలు తినడానికి ఉత్తమం అని అతనితో చర్చించిన తర్వాత మీరు ఆ ఆహారాలు తినాలి. ఉదాహరణకు, గుండెకు మంచి ఆహారాలలో టమోటాలు ఒకటి. యుఎస్‌డిఎ డేటా ప్రకారం, ఒక 100-గ్రాముల టమోటాలో 237 మి.గ్రా పొటాషియం ఉంది, ఇది సోడియం యొక్క చెడు ప్రభావాలను ఎదుర్కోవటానికి సహాయపడుతుంది.సోడియం తగ్గించడం చాలా అవసరంఅధిక రక్తపోటు ఉన్నవారు వారి సోడియం తీసుకోవడం తగ్గించమని సలహా ఇస్తారు, ఎందుకంటే టమోటాల మూత్రవిసర్జన లక్షణాలు శరీరానికి మూత్రం ద్వారా అధిక సోడియం విసర్జించడానికి అనుమతిస్తాయి. టొమాటో వంటగదిలో ఉపయోగించే ఒక సాధారణ కూరగాయ. మనం ఉడికించే ప్రతి వంటకంలోనూ ఇది ప్రధాన పదార్థంగా ఉపయోగించబడుతుంది.టమోటా రసం ఉత్తమం అయితే, మీరు టమోటా యొక్క పూర్తి రుచిని పొందాలనుకుంటే, దానిని తినడానికి ఉత్తమ మార్గం టమోటాను రసం రూపంలో తాగడం. టమోటా ఏ విధంగానూ ఉడికించనందున, దాని పోషక విలువలు అలాగే ఉంచబడతాయి మరియు శరీరానికి పూర్తి పోషకాలు లభిస్తాయి.క్యారెట్లు టమోటాల పక్కన, క్యారెట్లు అధిక రక్తపోటును నిర్వహించడానికి సహాయపడే ఆహార పదార్థం. మనలో చాలా మంది ఇది కళ్ళు మరియు చర్మానికి మాత్రమే మంచిదని భావించేవారు. కానీ క్యారెట్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఎ, విటమిన్ సి మరియు విటమిన్ కె 1 రక్తపోటును నిర్వహించడానికి బాగా సహాయపడతాయి. ఈ క్యారెట్‌ను రసం రూపంలో తినేటప్పుడు, దాని పూర్తి పోషకాలు శరీరానికి లభిస్తాయి.అధిక రక్తపోటు సమస్యను నియంత్రించడంలో సహాయపడటానికి క్యారెట్లు మరియు టమోటాలు రెండింటినీ ఎలా రసం చేయాలో ఇప్పుడు చూద్దాం.రసం తయారీకి కావలసినవి:రసం తయారీకి కావలసినవి:టమోటా - 1 (చిన్న ముక్కలుగా తరిగినవి) క్యారెట్లు - 1 (చిన్న ముక్కలుగా తరిగినవి) పుదీనా ఆకులు - 6-7 అల్లం - 1/2 స్పూన్ (పొడి ముక్కలుగా తరిగి) నిమ్మ - సగం (రసం తీసుకోండి)తయారీ చేయు విధానం: మొదట టొమాటో, క్యారెట్, అల్లం, పుదీనా ఆకులను బ్లెండర్‌లో వేసి బాగా రుబ్బుకోవాలి. తరువాత దాన్ని టంబ్లర్‌లో పోసి, సగం నిమ్మకాయ రసం పోసి మిక్స్ చేసి త్రాగాలి.ఈ రసం అల్పాహారం సమయంలో లేదా స్నాక్స్ సమయంలో తాగవచ్చు.గమనికటొమాటో క్యారెట్ జ్యూస్ అధిక రక్తపోటు సమస్యను నిర్వహించడానికి సహాయపడుతుంది. కానీ మీరు మీ ఆహారంలో ఏమైనా మార్పులు చేస్తే, మీ వైద్యుడిని ఒకసారి సంప్రదించండి.



# చక్కెర స్థాయిలను తగ్గించడానికి మరియు గుండెపోటును నివారించడానికి అల్లం,మీ రోజువారీ ఆహారంలో చేర్చండి

చక్కెర స్థాయిలను తగ్గించడానికి మరియు గుండెపోటును నివారించడానికి ఈ పదార్థాన్ని మీ రోజువారీ ఆహారంలో చేర్చండి ...! అల్లం రూట్ సాధారణంగా వివిధ రోగాలకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. అల్లం మన ఆహారానికి ప్రత్యేకమైన రుచిని, వాసనను ఇస్తుంది మరియు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. అల్లం అనేక ఔషధ లక్షణాల కారణంగా పురాతన కాలం నుండి ఉపయోగించబడింది. జలుబు యొక్క లక్షణాల నుండి ఉపశమనం నుండి ఆమ్లతను తగ్గించడం వరకు అల్లం యొక్క ఆరోగ్య ప్రయోజనాల జాబితా చాలా పొడవుగా ఉంటుంది. ఈ వ్యాసంలో అల్లం యొక్క అతి ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు మరియు మీ రోజువారీ ఆహారంలో చేర్చడానికి సరళమైన మార్గం గురించి మేము మీకు తెలియజేస్తాము. కణాల నష్టాన్ని నివారిస్తుంది కణాల నష్టాన్ని నివారిస్తుంది అల్లం అనేక ఇతర ఆహారాల కంటే ఎక్కువ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. దాని యాంటీఆక్సిడెంట్ కంటెంట్ పరంగా దానిమ్మ మరియు బెర్రీలు మాత్రమే దానిని అధిగమిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని నివారించడంలో సహాయపడతాయి. ఇది డయాబెటిస్, స్ట్రోక్ మరియు క్యాన్సర్ వంటి వ్యాధులతో సంబంధం కలిగి ఉంటుంది. జీవక్రియ ప్రక్రియల ద్వారా అనేక ఫ్రీ రాడికల్స్ ఏర్పడినప్పుడు ఆక్సీకరణ ఒత్తిడి ఏర్పడుతుంది. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌ను స్థిరీకరించడానికి మరియు ఆక్సీకరణ ఒత్తిడిని నివారించడానికి మరియు అనారోగ్యానికి గురికాకుండా నిరోధించడానికి సహాయపడతాయి. అధ్యయనం అధ్యయనం కీమోథెరపీని పొందిన క్యాన్సర్ రోగులపై అల్లంలోని యాంటీఆక్సిడెంట్ ప్రభావాలను 2017 లో నిర్వహించిన ఒక అధ్యయనం పరీక్షించింది. అందులో, రోజువారీ అల్లం సారం పొందిన రోగులలో ప్లేసిబో గ్రూప్ కంటే ఎక్కువ స్థాయిలో యాంటీఆక్సిడెంట్లు మరియు తక్కువ స్థాయిలో యాంటీఆక్సిడెంట్లు ఉన్నట్లు కనుగొనబడింది. అల్లం యాంటీ ఇన్ఫ్లమేటరీ అల్లం యాంటీ ఇన్ఫ్లమేటరీ ఫ్రీ రాడికల్స్ అధిక వాపుకు కారణమవుతుంది, ఇది హానికరమైన సింథటిక్స్కు శరీరం యొక్క సహజ ప్రతిస్పందన. మీ శరీరం నయం అయినప్పుడు మంట పోతుంది. కానీ ఒక వ్యక్తికి యాంటీఆక్సిడెంట్ ఒత్తిడి ఉంటే, అది దీర్ఘకాలిక మంటను కలిగిస్తుంది. దీర్ఘకాలిక మంట గుండెపోటు మరియు ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక నొప్పి వంటి వ్యాధులకు దారితీస్తుంది. మోకాలి నొప్పి తగ్గిస్తుంది మోకాలి నొప్పి తగ్గిస్తుంది ఆరు వారాల పాటు రోజుకు రెండుసార్లు అల్లం టీ తీసుకున్న ఆర్థరైటిస్ ఉన్న రోగులు మంట వల్ల కలిగే మోకాలి నొప్పిని తగ్గించారని 2001 అధ్యయనం కనుగొంది. వికారం చికిత్సకు అల్లం సహాయపడుతుంది వికారం చికిత్సకు అల్లం సహాయపడుతుంది వికారం మరియు వాంతులు లక్షణాలను తగ్గించడానికి అల్లం సహాయపడుతుందనేది బాగా స్థిరపడిన







వాస్తవం. ఉదయం అనారోగ్యంతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీలకు ఇది సురక్షితమైన మరియు సమర్థవంతమైన పరిష్కారం. 2019 లో నిర్వహించిన ఒక చిన్న అధ్యయనంలో 250 మిల్లీగ్రాముల అల్లం గుళికలను నాలుగు రోజులు తీసుకున్న గర్భిణీ స్త్రీలు క్యాప్సూల్ తీసుకోని ఇతర మహిళల కంటే తక్కువ వికారం మరియు వాంతులు అనుభవించారని తేలింది. అల్లం రుతు నొప్పిని తగ్గిస్తుంది అల్లం రుతు నొప్పిని తగ్గిస్తుంది రుతు తిమ్మిరికి నివారణగా అల్లం అద్భుతాలు చేస్తుంది. ఇది మీ గర్భాశయాన్ని కుదించడం ద్వారా మరియు నొప్పిని కలిగించే రసాయనాలను అణచివేయడం ద్వారా నొప్పిని తగ్గిస్తుంది. ఒక అధ్యయనంలో, -2 తు చక్రం యొక్క మొదటి మూడు, నాలుగు రోజులలో నొప్పిని తగ్గించడంలో 750-2000 మి.గ్రా అల్లం పొడి కనుగొనబడింది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి అల్లం సహాయపడుతుంది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి అల్లం సహాయపడుతుంది టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి అల్లం సహాయపడుతుందని ఆధారాలు ఉన్నాయి. ఒక అధ్యయనంలో రోజుకు 2 గ్రాముల అల్లం పొడి తీసుకున్న వారు రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరిచారని కనుగొన్నారు. మరో అధ్యయనం ప్రకారం అల్లం గుళికలు తీసుకోవడం వల్ల గర్భధారణ మధుమేహం ఉన్న మహిళల్లో రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మీ డైలీ డైట్‌లో అల్లం జోడించడానికి 5 మార్గాలు మీ డైలీ డైట్‌లో అల్లం జోడించడానికి 5 మార్గాలు మీ హెర్బల్ టీ / మసాలా చాయ్ కు అల్లం జోడించండి శాఖాహారం మరియు మాంసాహార వంటకాలకు తాజాగా తరిగిన అల్లం జోడించండి మీ స్మూతీలకు అల్లం పొడి కలపండి కుకీలు, కేకులు మరియు పేస్ట్రీలను బేకింగ్ చేసేటప్పుడు అల్లం జోడించండి. గొంతు నొప్పిని తగ్గించడానికి వెచ్చని నీటిలో అల్లం జోడించండి.

# 3 నిముషాలు 100 ఆసనాలు



సమృద్ధి కాలియా ఘనతను చూసి దుబాశీ??లోని భుజ్ ఖలీఫా ఆకాశ హర్మ్యం కూడా కరతాళధ్వనులు చేసింది. మహా కట్టడంలోని వ్యూయింగ్ డెక్ మీద సమృద్ధి పరిశీలకుల సమక్షంలో తన యోగ విన్యాసాలు చూపి ఆశ్చర్య చకితులను చేసింది.ఒక చిన్న కలప బాక్స్‌లో (రిస్ట్రిక్టెడ్ స్పేస్) నుంచి నేల మీద కాలు పెట్టకుండా మూడు నిమిషాల పద్దెనిమిది సెకన్స్‌లో వంద యోగాసనాలు వేసి అరుదైన రికార్డును సాధించింది. ఈ వయసులో ఇంత సమయంలో ఇన్ని ఆసనాలవేసిన బాలిక ప్రపంచంలో మరొకరు లేరు.దుబాశీ??లో స్థిరపడ్డ భారతీయ కుటుంబానికి చెందిన సమృద్ధి అక్కడి అంబాసిడర్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతోంది. ఆమె తండ్ర సిద్దార్థ్ కాలియా. తల్లి ప్రేరణ కాలియా.అమ్మమ్మ భారతదేశంలో యోగ సాధకురాలు. అందువల్ల సమృద్ధి కూడా ఆరేళ్ల వయసులో స్కూల్‌లో యోగ క్లాసుల్లో జాయిన్ అయింది.' నేను మిగిలిన పిల్లలు చేయడాన్ని చూసి సరదాగా చేరాను కాని తర్వాత తర్వాత నాకు యోగా అంటే ఆసక్తి పెరిగింది అది సమృద్ధి. తొలి రోజుల్లో స్కూల్లో యోగా క్లాసుల్లో మాత్రమే సాగిన ఆ అమ్మాయి సాధన రాను రాను ఇంట్లోకి మారింది.ఆమె శరీరం యోగాసనాలకు తగినట్టుగానులవుగా వొంగడం గమనించాను అన్నాడు తండ్రి. క్రమంగా యోగా లో సమృద్ధి నిమగ్నత పెరిగింది.ఆ సమయంలో నా వయసు పిల్లలు కూడా రికార్డులు సాధించడం నేను గనమించాను.నేను కూడా అలాంటి రికార్డు సాధించవచ్చు కదా అనిపించింది. వెంటనే ఆ లక్ష్యం పెట్టుకున్నానుఅంది సమృద్ధి.నిమిషంలో 40 ఆసనాలు .సమృద్ధి ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా ఒక నిమిషంలో నలభై యోగాసనాలు వేసి రికార్డు సాధించింది. ఇది చూసి అందరూ ఉత్సాహ పరిచారు. అతి తక్కువ సమయంలో 100 ఆసనాలు వేయడం లక్ష్యంగా పెట్టుకంఉంది.ఇందుకు నా శారీరక బలం కంటే కూడా మానసిక బలం ప్రధాన కారణం అనుకుంటున్నాను అందా అమ్మాయి. ఇండియాలో ఉండే మా అమ్మమ్మ నాకు స్ఫూర్తి అని కూడా చెప్పింది.ప్రతి నిత్య సమృద్ధి చేసిన సాదన ఫలితాన్ని ఇచ్చింది. నిపుణులు, పరిశీలకుల సమక్షంలో అతి తక్కువ సమయంలో 100 ఆసనాలు వేసి రికార్డు సాధించింది.సమృద్ధికి ఇంకా సైకిలింగ్ పట్ల, రథమిక్ యోగా పట్ల, స్విమ్మింగ్ పట్ల కూడా ఆసక్తి ఉంది.వాటిని కూడా సాదన చేస్తూ ఉంది. మా అమ్మాయి త్వరలో ప్రపంచ దేశాలలో తన ప్రతిభను చాటనుంది. మేము అన్ని దేశాలలో యోగ విన్యాసాల ప్రదర్శన ఏర్పాటు చేయనున్నాం ఆమె తండ్రి తెలిపారు.'ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని అన్నాడు కవి. దుబాశీ??లో స్థిరపడ్డ అమ్మాయి భారతీయ మూలమైన యోగాలో ప్రతిభ చాటుతూ దేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేయడం ప్రశంసనీయం. స్ఫూర్తి మంతం.మా అమ్మమ్మ వయసు 70. ఇండియా లో ఆమె ఉదయాన్నే నాలుగున్నరకు లేచి యోగాసనాలు సాధనచేస్తుంది. నేను ఎందుకు చేయకూడదు అనుకున్నాను.రోజూ నేను చేసిన సాధన ఇవాళ నాకు రికార్డు సాధించి పెట్టింది అంటోంది 11 ఏళ్ల సమృద్ధి కాలియా, మూడు నిమిషాల 18 సెకన్లలో 100 ఆసనాలు వేసి 'గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సాధించింది

# డబుల్ శారీస్ - ఫ్యాషన్ ..ఫ్యాషన్



రెండు చీరలు కలిపి కట్టేస్తున్నారు బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లే మహిళాలకు ఒక్కోసారి కట్టుకోవడానికి రెండు చీరలు నచ్చాతాయి.ఇది కట్టు కోవాలా?, అది కట్టు కోవాలా? అని చాలాసేపు ఆలోచించింది. ఇంతలో తన ఫ్రెండ్‌ను అడిగితే ఎంచక్కా రెండూ ఒకేసారి కట్టుకో ఇప్పుడదే ఫ్యాషన్ కదా అంటుంది ఫ్రెండ్.దాంతో తనకు నచ్చిన రెండు చీరలూ ఒకేసారి కట్టుకొని పార్టీలో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా మారిపోతుంది అమ్మాడు.నిజమే ఇప్పుడు రెండు చీరలు కలిపి కట్టుకోవ డమే కొత్త ట్రెండ్. ఒకదానితో మరొకటి మ్యాచయ్యేలా, లేదా మంచి కాంట్రాస్ట్ ఉండేలా రెంటినీ ఎంచుకుని మ్యాచయ్యేలా, లేదా మంచి కాంట్రాస్ట్ ఉండేలా రెంటినీ ఎంచు కుని ఒకదాన్ని లెహం గాలా వచ్చేలా నడుం చుట్టూ సగందాకా కుచ్చులతో పెట్టేసి, రెండో దాన్ని మరో సగానికి ఇంకో చీరతో కుచ్చులు పోసిదాన్నే పమిటలా వేసుకుంటు న్నారు.ఇది ఎలా కట్టు కోవాలి అన్నది యుూట్యూబ్‌లో చూసి ఎవరైనా సులభంగా నేర్చుకోవచ్చు. మీరూ ఓసారి ప్రయత్నించి చూడండి.అంచుపైకొచ్చింది. ఇప్పటిదాకా మనసు స్కర్టులూ, లంగాలకు అంచులంటే పాదాల దగ్గర ఉండేవే తెలుసు. ఎంత కుచ్చుకావాలనుకున్నా మనం చుట్టూ మాత్రం కిందవైపు వేసుకునేవాళ్లం. అయితే అందుకు భిన్నంగా ఒక పక్కగా నడుం దాకా అంచు ఉండేలా స్కర్టులు వస్తున్నాయి ప్పుడు.కిందివైపు మామూలుగానే అంచు ఉండేవి ఇవి కుచ్చుపోసినట్టు పైదాకా కూడా అంచు కనిపించేలా రూపొందుతున్నాయి. వీటిని ఇష్టాన్ని బట్టి ఎడమవైపూ లేదా కుడివైపూ కుట్టించుకుంటున్నారు.నడిచిన ప్పుడు ఈ కుచ్చులు కదులుతూ పద్మంలా స్కర్టు విచ్చుకుంటుందని పద్మస్కర్ట్‌ని కొందరు పిలుస్తున్నారు. సర్టుని కొత్తగా ధరించాలనుకుంటే ఈ రకానికి ఓటేయాల్సిందే.

# కొబ్బరినూనె, పుదీనాతో కరోనా టెస్ట్!

కరోనా ఉందో? లేదో? తెలుసుకోవడానికి డాక్టర్లు ప్రత్యేక టెస్టులు చేస్తున్నారు. ఐయితే, ఇంట్లోనే ఉంటూ కూడా కొబ్బరి, పుదీనాతో టెస్ట్ చేసుకోవచ్చు.ఇండియాలో కరోనా వ్యాపించినప్పటి నుంచి చాలా మందికి తమకు కరోనా సోకిందేమో అనే డౌట్ ఉంది. ఆ విషయాన్ని నిర్ధారించుకోవడానికి టెస్ట చేయించుకుందామంటే లక్షణాలు కనిపించట్లేదు.అందువల్ల చాలా మంది సందిగ్ధంలో ఉంటున్నారు. పైగా కరోనా లక్షణాలు అందరికీ సోకదన్న గ్యారెంటీ కూడా లేదు. అందుకే ఈ కరోనా అనుమానం బాగా ఉంది.ఈ మధ్య ఎక్కువ మంది కరోనా సోకాక.. వాసనను గ్రహించే లక్షణాన్ని కోల్పోతున్నారు. తాజాగా ఇండియాలో ఓ అధ్యయనం చేశారు.సైంటిస్టులు. ఇదో ఆసక్తికర అధ్యయనం. ఇందులో పరిశోధనలు.. కరోనా అనుమానితులకు ఐదు రకాల వాసనలు చూపిస్తున్నారు. ఏ వాసన దేనిదో కనిపెట్టాలని కోరుతున్నారు. అవి ఏ వాసనలంటే.. పుదీనా, వెల్లుల్లి, కొబ్బరినూనె, యాలకులు, సోంపు. సైంటిస్టులు ఈ వాసనలకు సంబంధించిన కిట్‌లను ప్రజలకు ఇచ్చి ఇంటికి పట్టుకెళ్లమన్నారు. ఇంట్లోనే ఈ టెస్ట్ చేసుకోమన్నారు.ఈ కిట్‌లో పైకి ఏదీ కనిపించదు. విడివిడిగా వాసనలు మాత్రమే వస్తాయి. ఆ వాసనల్ని గుర్తించి.. లోపల ఉన్నవి ఏవో కనిపెట్టాలి.కొంతమంది కొబ్బరి నూనె, పుదీనా వాసనల్ని గుర్తించలేకపోయారు. అవేంటో తమకు తెలియట్లేదు అన్నారు. వాళ్లకు కరోనా చాలా ఎక్కువగా ఉన్నట్లు తేలింది.అధ్యయనంలో పాల్గొన్న వారిలో .. 25 శాతం మంది పుదీనా వాసన గుర్తించలేక పోయారు. 21 శాతం మంది కొబ్బరి నూనె వాసనను కనిపెట్టలేకపోయారు. వాళ్లందరికీ కరోనా ఉంది. వందేర్ బిల్ట్ యూనిర్సిటీ మెడికల్ సెంటర్ రీసెర్చ్ టీవ్ కూడా ఇలాంటిదే మరో పరిశోధన చేసింది. కరోనా సోకిన వారికి పైన ఉండే శ్వాస నాళాలు కరోనా వల్ల మూసుకుపోతున్నాయి. అందువల్ల వాసన గుర్తించే గుణం కోల్పోతున్నారు.అక్కడ వైరస్ ఉండటం వల్ల వేడి పుడుతోంది.తద్వారా వాసనను గుర్తించలేకపోతున్నారని తేలింది. సాధారణ జలుబు, జ్వరం వంటివి వచ్చినప్పుడు కూడా కొంత మంది వాసనను గుర్తించలేదురు. అందువల్ల వాసనలు గుర్తించలేని వారందరికీ కరోనా వచ్చినట్లే అని అనుకోలేం.కాకపోతే.. ఎవరైనా కొబ్బరి నూనె, పుదీనా వాసనల్ని గుర్తించలేకపోతే మాత్రం వెంటనే వెళ్లి ఆస్పత్రిలో టెస్ట్ చేయించుకోవడం మేలు. తద్వారా త్వరగా వైరస్ సోకిన విషయాన్ని తెలుసుకోవచ్చు.త్వరగా ట్రీట్‌మెంట్ ప్రారంభిస్తే.. కరోనా త్వరగా నయమయ్యే పరిస్థితులు ఎక్కువగా ఉంటున్నాయి.




# అతడే మ్యాచ్‌ను ఫినిష్ చేస్తాడని అనుకున్నా.. మేం షాక్‌లో ఉన్నాం



ఐపీఎల్-2023లో ప్లేఆఫ్స్ ఆశలను రాజస్తాన్ రాయల్స్ సజీవంగా నిలుపుకుంది. ఈ మెగా ఈవెంట్‌లో భాగంగా శుక్రవారం ధర్మశాల వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన డూ ఆర్ డై మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో రాజస్తాన్ విజయం సాధించింది. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో రాజస్తాన్ ఐదో స్థానానికి చేరుకుంది. అయితే ఆర్సీబీని అధిగమించి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానానికి ఎగబాకడంలో విఫలమైంది. రాజస్తాన్ ఖాతాలో ప్రస్తుతం 14 పాయింట్లు ఉన్నాయి. 188 పరుగుల లక్ష్యాన్ని రాజస్తాన్ 18.5 ఓవర్లలో ఛేజ్ చేసి ఉంటే.. మెరుగైన రన్‌రేట్‌తో ఆర్సీబీ అధిగమించి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానానికి చేరేది. కానీ ఈ టార్గెట్‌ను 19.4 ఓవర్లలో ఛేదించింది. కాగా రాజస్తాన్ ప్లే ఆఫ్స్‌కు చేరాలంటే ఆర్‌సీబీ, ముంబై జట్ల గెలుపుఓటములపై ఆధారపడి ఉంది. ఇక ఈ విజయంపై మ్యాచ్ అనంతరం రాజస్తాన్ కెప్టెన్ సంజూ శాంసన్ స్పందించాడు. పోస్ట్‌మ్యాచ్ ప్రేజెంటేషన్‌లో శాంసన్ మాట్లాడుతూ.. "ఈ మ్యాచ్‌ను హెట్‌మైర్ 18.5 ఓవర్లలో ముగిస్తాడని భావించాం. కానీ దురదృష్టవశాత్తూ అది జరగలేదు. మా జట్టులో అత్యుత్తమ ఆటగాళ్లు ఉన్నారు. అయినప్పటికీ పాయింట్ల పట్టికలో మా స్థానాన్ని చూస్తుంటే కొంచెం షాక్‌గా ఉంది. కొన్ని మ్యాచ్‌ల్లో మేము ఒత్తిడి కారణంగా ఓడిపోయాం. జైశ్వాల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రతీ మ్యాచ్‌లోనూ అతడు తన వంతు సహకారం అందిస్తున్నాడు. అతడు మ్యాచ్ మ్యాచ్‌కు మరింత మెరుగవుతున్నాడు. యశస్వీ 100 అంతర్జాతీయ టీ20లు ఆడిన అనుభవం ఉన్న ఆటగాడిలా కనిపిస్తున్నాడు.

# దేశం కోసం పతకం... పతకం కోసం సర్వస్వం: బజరంగ్ పూనియా



న్యూఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ రెజ్లర్లు సాధించిన పతకాలకు వెలకట్టడంపై స్టార్ల రెజ్లర్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రెజ్లర్ల పతకాలు 15 రూపాయలు కూడా విలువ చేయవని, పతకాలు తిరిగివ్వడం కాదు... రూ.కోట్లలో పొందిన ప్రోత్సాహకాల్ని తిరిగివ్వాలని బీజేపీ ఎంపీ కూడా అయిన బ్రిజ్‌భూషణ్ అన్నారు. దీనిపై జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తున్న ఒలింపిక్ మెడలిస్ట్ బజరంగ్ పూనియా మాట్లాడుతూ 'ఆ పతకం ఛారిటీలో బ్రిజ్‌భూషణ్ ఇచ్చింది కాదు. నేను దేశం కోసం శ్రమిస్తే వచ్చింది. దాని కోసం రాత్రనక పగలనక మా రక్తం ధారపోశాం. ఏళ్ల తరబడి చెమట చిందించాం. దానికి వెలకట్టే అర్హత అతనికి లేనేలేదు' అని అన్నాడు. మరో రెజ్లర్ సాక్షి మలిక్ కూడా అంతేస్థాయిలో ధ్వజమెత్తింది. బ్రిజ్‌భూషణ్‌కు కనపడిన 15 రూపాయల పతకం కోసమే సర్వస్వాన్ని ధారపోశామని చెప్పింది. అతని వ్యాఖ్యలు సిగ్గుచేటని, క్రీడాలోకం ముక్తకంఠంతో ఖండించాలని సూచించింది. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజభూషణ్‌ను అరెస్టు చేయాలని రెజ్లర్లంతా నెలరోజులుగా నిరసన చేస్తున్నారు.


# డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ముందు టీమిండియాకు మరో బిగ్‌షాక్!



ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు ముందు టీమిండియాను గాయాల బెడద వెంటాడుతోంది. ఈ గాయాల జాబితాలోకి భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ కూడా చేరాడు. ఈ క్రమంలో అతడు ఐపీఎల్-2023లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన రాజస్తాన్ ఆఖరి లీగ్ మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఈ విషయాన్ని టాస్ సమయంలో రాజస్తాన్ కెప్టెన్ సంజూ శాంసన్ తెలిపాడు. అశ్విన్ వెన్ను నొప్పితో బాధపడుతున్నాడని, అందుకే ఆఖరి నిమిషంలో తమ జట్టులో మార్పు చేశామని శాంసన్ వెల్లడించాడు. ఇక ఇప్పటికే జస్ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్, కెఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ గాయాల కారణంగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు దూరం కాగా.. తాజాగా అశ్విన్ కూడా గాయం బారిన పడడం భారత జట్టు మెనెజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. జూన్ 7నుంచి లండన్ వేదికగా జరగనున్న డబ్ల్యూటీసీ ఫైనల్‌లో భారత ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, ఛతేశ్వర్ పుజారా, విరాట్ కోహ్లి, అజింక్యా రహానే, ఇషాన్ కిషన్, కెఎస్ భరత్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, శార్దూల్ ఠాకూర్, మొహమ్మద్. షమీ, మొహమ్మద్. సిరాజ్, ఉమేష్ యాదవ్, జయదేవ్ ఉనద్కట్.

# టికెట్ల కోసం పడిగాపులు.. ఐపీఎల్ అభిమానుల ఆగ్రహం

బనశంకరి: దేశ వ్యాప్తంగా ఐపీఎల్ సీజన్ జోరుగా సాగుతుండగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో టికెట్ల కోసం పడిగాపులు కాసిన టికెట్లు చిక్కలేదని అభిమానులు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో స్టేడియం వద్ద అభిమానులు గొడవ చేస్తున్నారు. ఒక టికెట్ రూ. 9 వేలు చెబుతున్నారని, గురువారం రాత్రి నుంచి గంటలకొద్ది వేచి ఉన్నా టికెట్లు దక్కలేదని మండి పడుతున్నారు. రాయచూరు, కొప్పళ, బళ్లారి, బీదర్, గుల్బర్గ, యాదగిరి, హుబ్లీ నుంచి క్రికెట్ అభిమానులు తరలివచ్చి టికెట్లు కోసం గంటల కొద్ది వేచి ఉంటున్నారు. గురువారం రాత్రి నుంచి టికెట్ల కోసం క్యూలో నిలబడితే 150 టికెట్లు మాత్రమే ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టికెట్ విషయంలో మోసం చేస్తున్నారని మేనేజ్‌మెంట్‌పై అభిమానులు మండిపడుతున్నారు.



# డబ్ల్యూటీసీ ఫైనల్‌పై పాంటింగ్ జోస్యం.. విజేత ఎవరంటే?



క్రికెట్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న డబ్ల్యూటీసీ ఫైనల్‌కు సమయం దగ్గరపడుతోంది. లండన్ వేదికగా జూన్ 7న ప్రారంభం కానున్న డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా, భారత జట్లు తలపడనున్నాయి. కాగా ఈ మెగా ఫైనల్లో ఎవరు గెలుస్తారనే ఆంశంపై మాజీ క్రికెటర్‌లు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. తాజాగా ఈ జాబితాలోకి ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ చేరాడు. భారత్ కంటే ఆసీస్‌కే విజయం సాధించే ఛాన్స్‌లు ఎక్కువగా ఉన్నాయని పాంటింగ్ జోస్యం చెప్పాడు. లండన్‌లోని ఓవల్ మైదానం పరిస్థితులు ఆస్ట్రేలియా తరహాలోనే ఉంటాయని పాంటింగ్ తెలిపాడు."ఓవల్ పిచ్ ఆస్ట్రేలియా వికెట్ మాదిరిగానే ఉంటుంది. కాబట్టి ఆసీస్‌కు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇదే మ్యాచ్ భారత్‌లో జరిగితే కచ్చితంగా టీమిండియానే విజయం సాధించేది. ఆస్ట్రేలియా గెలవడం చాలా కష్టంన. అదే ఆస్ట్రేలియాలో జరిగితే ఆసీస్ ఫేవరెట్ అని చెబుతాను. ఈ ఫైనల్ ఇంగ్లండ్‌లో జరుగుతుంది కాబట్టి రెండు జట్లు కూడా తీవ్రంగా పోటీపడతాయి. 1990వ దశకం చివరలో లేదా 2000వ దశకం ప్రారంభంతో పోలిస్తే ఇప్పుడు విదేశీ గడ్డపై భారత్ అద్భుతుంగా ఆడుతోంది. వారి బ్యాటింగ్ స్కిల్స్ కూడా మెరుగయ్యాయి. గత 10-15 ఏళ్లలో భారత క్రికెట్ మంచి ఫాస్ట్‌బౌలర్లను తయారు చేసింది. వారు జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తున్నారు" ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాంటింగ్ పేర్కొన్నాడు.

# మే 27న బీసీసీఐ కీలక సమావేశం.. వన్డే ప్రపంచకప్‌పై చర్చలు!

న్యూఢిల్లీ:కీలక అంశాలే అజెండాగా ఈ నెల 27న భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రత్యేక సర్వసభ్య సమావేశం (ఎస్‌జీఎం) నిర్వహించనుంది. అహ్మదాబాద్‌లో జరిగే ఈ మీటింగ్‌లో ప్రధానంగా ఐదు అంశాలపై బోర్డు చర్చించనుంది. వర్కింగ్ గ్రూప్: ఈ ఏడాది సొంతగడ్డపై జరిగే వన్డే ప్రపంచకప్ కోసం వర్కింగ్ గ్రూప్ నియామకంపై ఎస్‌జీఎంలో కసరత్తు చేస్తారు. ఇందులో ఉండాల్సిన సభ్యులు, అప్పగించాల్సిన బాధ్యతలపై చర్చిస్తారు. డబ్ల్యూపీఎల్‌కు నిర్దిష్టమైన షెడ్యూల్: మహిళల లీగ్‌కు ఐపీఎల్‌లాగే క్రేజ్ పెంచేందుకు అంతర్జాతీయ స్టార్ క్రికెటర్లు అందుబాటులో ఉండే వీలైన, మేలైన నిర్దిష్ట షెడ్యూల్‌పై దృష్టి సారిస్తారు. లైంగిక వేధింపుల నిరోధక కమిటీ: అప్పట్లో బోర్డు మాజీ సీఈఓ రాహుల్ జోహ్రిపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచి?చనపుడు కమిటీ వేసి నిగ్గుతేల్చారు. అయితే ఇప్పుడు బోర్డులో పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర జట్లకు ఫిజియోలు: దేశవాళీ ఆటగాళ్ల ఫిట్‌నెస్ కోసం రాష్ట్ర జట్లకు నాణ్యమైన ఫిజియోలను, ట్రెయినర్లను నియమించాలని ఇందుకోసం ఎన్‌సీఏ సరి?టఫైడ్ సిబ్బందిని తీసుకోనుంది. మౌలిక వసతులపై: మౌలిక వసతుల అభివృద్ధి, సబ్సిడీ సబ్-కమిటీల నియామకంపై ఎస్‌జీఎంలో చర్చించనున్నారు.



# టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చెన్నై సూపర్‌కింగ్స్




న్యూఢిల్లీ: ఐపీఎల్ సీజన్-16లో భాగంగా ఇవాళ ఢిల్లీ క్యాపిటల్స్ (ఆఅ), చెన్నై సూపర్‌కింగ్స్ (ఊఖ) జట్ల మధ్య మ్యాచ్ జరుగుతున్నది. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. పిచ్ బాగా పొడిగా ఉన్నదని, దానికితోడు 41 డిగ్రీ సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రతతో ఎండ కూడా బాగా ఉన్నదని, కాబట్టి పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించే అవకాశం ఉందని, అందుకే బ్యాటింగ్ ఎంచుకుంటున్నానని ధోనీ చెప్పాడు. చెన్నై సూపర్ కింగ్స్ టీమ్: రుతురాజ్ గైక్వాడ్, డివాన్ కాన్వే, అజింక్య రహానే, అంబటి రాయుడు, శివమ్ దూబే, మొయిన్ అలీ, రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోని (వికెట్‌కీపర్, కెప్టెన్), దీపక్ చాహర్, తుషార్ దేశ్‌పాండే, మహీష్ తీక్షణ. ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్: డేవిడ్ వార్నర్ (కెప్టెన్), ఫిలిప్ సాల్ట్ (వికెట్ కీపర్), రిలీ రొసో, యశ్ ధుల్, అమయ హకీం ఖాన్, అక్షర్ పటేల్, లలిత్ యాదవ్, కుల్దీప్ యాదవ్, చేతన్ సకారియా, ఖలీల్ అహ్మద్, ఎన్‌రిచ్ నోట్జే.


# డబ్ల్యూటీసీ ఫైనల్.. మూడు బ్యాచ్‌లుగా ఇంగ్లండ్‌కు పయనం కానున్న టీమిండియా

ఐపీఎల్-2023 ముగిసిన వెంటనే భారత జట్టు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ కోసం ఇంగ్లండ్‌కు పయనం కానున్న సంగతి తెలిసిందే. జూన్ 7నుంచి లండన్ వేదికగా జరగనున్న డబ్ల్యూటీసీ ఫైనల్‌లో భారత ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. అయితే ఈ డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం భారత జట్టును మూడు బ్యాచ్‌లుగా ఇంగ్లండ్‌కు పంపాలని బీసీసీఐ ఆలోచిస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ముందు ఓ ప్రాక్టీస్ మ్యాచ్‌ను నిర్వహించే విధంగా బీసీసీఐ ఇంగ్లండ్ క్రికెట్ బోర్డ్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఐపీఎల్ పూర్తి అయిన వెంటనే మొదట బ్యాచ్ ఇంగ్లండ్‌కు పయనం కానున్నట్లు క్రిక్‌బజ్ రిపోర్ట్ తమ నివేదికలో పేర్కొంది. ఈ బ్యాచ్‌లో ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించని జట్లలో భాగమైన భారత ఆటగాళ్లు ఉండనున్నట్లు క్రిక్‌బజ్ తెలిపింది. మొదటి బ్యాచ్ మే 23 న ఇంగ్లండ్‌కు బయలు దేరే ఛాన్స్ ఉంది. అదే విధంగా ఫైనల్‌కు అర్హత సాధించని జట్లలో ఉండే ఆటగాళ్లు రెండో బ్యాచ్‌గా ఇంగ్లండ్‌కు పయనం కానున్నారు. ఆఖరిగా మే 28న ఐపీఎల్ ఫైనల్ ముగిసిన వెంటనే మూడో బ్యాచ్‌గా ఇంగ్లీష్ గడ్డపై అడుగుపెట్టనున్నారు. మొదటి బ్యాచ్‌లో చతేశ్వర్ పుజారా, అక్షర్ పటేల్, శార్దూల్ ఠాకూర్, అశ్విన్ ఉండే అవకాశం ఉంది.






## ఏంటి తమన్ 'బ్రో' మళ్లీ కాపీయేనా?




టాలీవుడ్ లో ప్రస్తుతం నెంబర్ వన్ మ్యూజిక్ డైరెక్టర్ గా కొనసాగుతున్న సంగీత దర్శకుడు తమన్. ఎంతో మంది స్టార్ హీరోలకు సూపర్ హిట్ సాంగ్స్ అందించిన ఆయన.. ఏదైనా పాట రిలీజ్ చేస్తే వెంటనే ఆయనపై ట్రోల్స్ వస్తుంటాయి. మొదటి నుంచి ఇది జరుగుతూ వస్తుంది. అలా వైకుంఠపురం సినిమా పాటలపై ట్రోల్స్ రాగా.. ఆ తర్వాత మరే సినిమా పాటల విషయంలోనూ ఇది జరగలేదు.కానీ తాజాగా పవన్ స్టార్ పవన్ కల్యాణ్ మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ లు హీరోలుగా చేస్తున్న "బ్రో" సినిమాకు సంబంధించిన మోషన్ వీడియో నిన్ననే విడుదల అయింది. అయితే అందులో ఉన్న బ్యాగ్రౌండ్ మ్యూజిక్ అదిరిపోగా.. దాన్ని తమన్ యే అందించాడు. ఈ క్రమంలోనే దీన్ని తమన్ కాపీ కొట్టాడంటూ పెద్ద ఎత్తు ట్రోల్స్ జరుగతున్నాయి. మళ్లీ మళ్లీ కాపీ యాజ్ ఇట్ ఇజ్ దింపేసాడంటూ పెద్ద ఎత్తున ట్రోల్స్ చేస్తున్నారు.అయితే బ్రో థీమ్ సాంగ్ బ్యాగ్రౌండ్ మ్యూజిక్ చాలా మంది అభిమానులను తెగ అలరిస్తోంది. అయితే ఇది కూడా అక్షయ్ కుమార్ బ్లూ మూవీ టైటిల్ సాంగ్ నుండి కాపీ చేయబడిందని కొందరు అభిమానులు చెబుతున్నారు. అచ్చం ఇది అలాగే ఉందని... తమన్ క్యాపీ కాట్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. సాహిత్యంలో కొంచెం మార్పులు చేసిన అదనపు సంగీతం జోడించడం తప్ప.. మిగతాదంతా సేమ్ టు సేమ్ ఉందని అంటున్నారు.బ్రో థీమ్ సాంగ్ అచ్చం బ్లూ టైటిల్ సాంగ్ లాగే ఉందని చెబుతున్నారు. ఈ రెండింటినీ ఒకే చోట పెడుతూ.. తేడాను మీరే గమనించండి అంటూ ట్వీట్లు చేస్తున్నారు. ఇది చూసిన చాలా మంది కూడా తమన్ ఎప్పుడూ కాపీ కొడుతూనే ఉంటారని కామెంట్లు చేస్తున్నారు.ఆయనకు కొత్తదనం అంటే ఏంటో తెలియదంటూ ఫైర్ అవుతున్నారు. రెండింటికీ పెద్ద తేడా లేదని.. ఇలా చేస్తూ కూడా స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గా తమన్ ఎలా కొనసాగుతున్నాడంటూ ప్రశ్నిస్తున్నారు.మరి ఈ ట్రోల్స్ పై మ్యూజిక్ డైరెక్టర్ తమన్ స్పందిస్తాడో లేదో చూడాలి. ఒకవేల స్పందించినా కావాలని ఇది చేసినట్లు ఒప్పుకునే ఛాన్స్ యే లేదు. ఏదో యాధృశ్చికంగా జరిగిపోయిందని కవర్ చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటూ మరికొంత మంది చెప్పుకొస్తున్నారు. చూద్దాం ఏం జరగనుందో.

## లైగర్ లొల్లి.. చార్మి ఇక దిగక తప్పట్లే!

విజయ్ దేవరకొండ లైగర్ మూవీ గతేడాది విడుదలైంది. ఈ సినిమాపై హీరో విజయ్ తో పాటు డైరెక్టర్ పూరీ నిర్మాత చార్మీ చాలా ఆశలుపెట్టుకున్నారు. ఈ సినిమా కచ్చితంగా హిట్ అవుతుందని వారు అనుకున్నారు. కానీ వారు ఊహించినట్లు జరగలేదు. ఈ సినిమాకి ఊహించని షాక్ తగిలింది. పెట్టిన డబ్బులు కూడా రాలేదు. ఈ సినిమా కొని బయ్యర్లు చాలా నష్టపోయారు.అప్పటి నుంచి బయ్యర్లు ఎగ్జిబిటర్లు తమకు జరిగిన నష్టాన్ని పూడ్చుమంటూ పూరీ చార్మీలను కోరుతూనే ఉన్నారు. అయితే పూరీ గానీ చార్మీ గానీ స్పందించకపోవడంతో వారు ధర్నాకు దిగారు. అయినా కూడా పూరీ చార్మీ పట్టించుకోలేదు. పైగా పూరీ వార్నింగ్ ఇచ్చారంటూ ఓ వీడియో వైరల్ అయ్యింది.ఈ సినిమా వల్ల జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తామని ఆ తర్వాత పూరీ ఎగ్జిబిటర్లకు మాటిచ్చాడు.దీంతో వివాదం ముగిసింది అని అందరూ అనుకున్నారు. అందుకే ఆ విషయం గురించి అందరూ మర్చిపోయారు. కానీ.. హామీ ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.దీంతో ఇటీవల మళ్లీ బయ్యర్లు నిరాహార దీక్ష చేపట్టారు.దీంతో ఈ వివాదం తీవ్రత ఎక్కువైంది. అయినా కూడా పూరీ చార్మీలు పట్టించుకోలేదు. కానీ తాజాగా వీరు ఈ విషయంలో దిగి రావాల్సి వచ్చింది. ఈ విషయంలో ఫిలిం ఛాంబర్ పెద్దలు జోక్యం చేసుకోని మాట్లాడటం వల్లే చార్మీ వ్యవహారం చక్కపెట్టేందుకు అంగీకరించినట్లు తెలుస్తోంది.ఎట్టకేలకు ఈ వివాదం నిన్నటితో ముగిసింది. బాధితులకు నష్టపరిహారం చెల్లిస్తామంటూ చార్మీ హామీ ఇచ్చారట. త్వరలోనే వారికి నష్టపరిహారం చెల్లిస్తామని తాజాగా ఛార్మి.. ఫిలిం ఛాంబర్కు తాజాగా మెయిల్ పెట్టినట్లు తెలుస్తోంది. దీంతో బాధిత బయ్యర్లు ఎగ్జిబిటర్లు నిరాహార దీక్షను విరమించారు. పూరీ జగన్నాథ్ చార్మి కూడా త్వరలో అంతా సర్దుబాటు చేస్తామని చెప్పడం వల్లే దీక్ష విరమించామని వారు పేర్కొన్నారు.ఇదిలా ఉండగా లైగర్ సినిమాలో విజయ్ దేవరకొండ హీరోగా నటించగా ఆయనకు జోడీగా అనన్య పాండే నటించారు. ఈ మూవీలో విజయ్ బాక్సర్ గా కనిపించాడు. రమ్యకృష్ణ ప్రధాన పాత్రలో నటించారు.



## వరల్డ్ వైడ్ రిలీజ్ కంటే ఒక్క రోజు ముందుగా ఇండియాలో!




సూపర్ హీరో చిత్రాల్లో 'స్పైడర్ మ్యాన్' క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అందులోనూ ఇండియాలో ఆ సినిమాకి ఉన్న ఫాలోయింగ్ అసాధారణమైంది. మెట్రోపాలిటన్ సిటీల్లో స్పైడర్ మ్యాన్ సినిమా అంటే? వయసుతో సంబంధం లేకుండా ఆస్వాదిస్తారు. పెద్దలు సైతం చిన్న పిల్లలు మారిపోతారు.త్రీడీ గ్లాస్ లో సినిమాని ఆస్వాదించడానికి ఎంతో ఆసక్తి చూపిస్తారు. తాజాగా ఇదే సిరీస్ నుంచి రిలీజ్ అవుతోన్న 'స్పైడర్ మ్యాన్ అక్రాస్ ది స్పైడర్ వెర్స్' కోసం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు ఎంతగానో ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.ఇప్పటికే ప్రచార చిత్రాలు ఆసక్తిని రెట్టింపు చేసాయి. అయితే అందరికంటే ముందుగా ఈసినిమా చేసే అవకాశం భారతీయులకు దక్కడం విశేషం. అవును వరల్డ్ వైడ్ రిలీజ్ కంటే ఒక్క రోజు ముందుగానే భారతదేశంలో సినిమా రిలీజ్ అవుతుంది.మనదేశంలో జూన్ 1న చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. దీంతో ప్రపంచ దేశాలన్నింకంటే ఈ సినిమాని వీక్షించేది భారతీయులు కావడం విశేషం. ఇండియాలో స్పైడర్ మ్యాన్ మంచి సక్సెస్ సాధించింది. స్పైడర్ మ్యాన్ సిరీస్ లో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని సాధించాయి.ఆ క్రేజ్ తోనే ఇండియాలోనే సినిమాని ముందుగా రిలీజ్ చేస్తున్నారు. ఇక్కడ మరో రకమైన మార్కెట్ స్ట్రాటజీ కూడా ఉంది. ఇండియాకంటే ముందే ఇతర దేశాల్లో రిలీజ్ అయి నెగిటివ్ టాక్ వస్తే! ఇండియా లో వసూళ్ల పై ప్రభావం పడుతుంది. ఓపెనింగ్స్ పెద్దగా ఉండవు. ఆ కోణంలో ఈ సినిమాని ముందుగా ఇక్కడ రిలీజ్ చేస్తున్నారు. ఆ తర్వాత ఇతర దేశాల్లో రిలీజ్ అయినా టాక్ తో సంబంధం లేకుండా ఆదరణ దక్కుతుంది.కొన్నేళ్లగా హాలీవుడ్ సినిమాలకు ఇండియాన్ మార్కెట్ అత్యంత కీలకంగా మారిన సంగతి తెలిసిందే. బాక్సాఫీస్ వసూళ్లలో భారత్ నుంచి వచ్చే వసూళ్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. భారతదేశంలో సినిమాకి ఉన్న క్రేజ్ ప్రపంచంలో ఏ భాషలోనూ లేదు. అందుకే హాలీవుడ్ సినిమాల ముఖ్యమైన టార్గెట్ గా భారత్ నిలుస్తుంది.



## సుకుమార్ స్కూల్.. 100 కోట్లు పక్కా?




టాలీవుడ్ అగ్ర దర్శకులలో ఒకడిగా సుకుమార్ ప్రస్తుతం ఉన్న సంగతి తెలిసిందే. అతను చేసిన సినిమాలు తక్కువే అయిన కూడా అన్ని అగ్ర హీరోలతోనే ఉంటాయి. సుకుమార్ చివరి మూడు చిత్రాలైన నాన్నకు ప్రేమతో రంగస్థలం పుష్ప 1 సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్స్ అయ్యాయి. ఈ సినిమాలు సుకుమార్ స్థానాన్ని టాప్ లోకి తీసుకొచ్చాయని చెప్పాలి.నాన్నకు ప్రేమతో మూవీ వరకు సుకుమార్ అంటే కాంప్లికేటెడ్ స్క్రీన్ ప్లే అనే టాక్ ఉండేది. అయితే రంగస్థలం సినిమాతో కంప్లీట్ గా తన స్టైల్ మార్చేశారు. సుకుమార్ మూవీ అయితే పక్కా కమర్షియల్ లెక్కలు వేసుకొని చేసిన చిత్రం అని చెప్పాలి. కంటెంట్ లో చెప్పుకోవడానికి కొత్తగా ఏమీ లేకపోయిన పెర్ఫెక్ట్ స్క్రీన్ ప్లేతో పాన్ ఇండియా లెవల్ లో హిట్ కొట్టాడు.అయితే సుకుమార్ మాత్రమే కాకుండా అతని టీమ్ నుంచి వచ్చే దర్శకులకి కూడా టాలీవుడ్ మార్కెట్ లో మంచి డిమాండ్ ఉంటుంది. దీనికి కారణం సుకుమార్ మెంటర్ గా ఉంటూ శిష్యుల సినిమాలని బ్లాక్ బస్టర్ చేయడంలో కీలక పాత్ర పోషించడమే అని చెప్పాలి.కుమారి 21ఎఫ్ మూవీ స్టోరీతో పాటు స్క్రీన్ ప్లే డైలాగ్స్ కూడా సుకుమార్ అందించి తన శిష్యుడు పల్నాటి సూర్య ప్రతాప్ ని దర్శకుడిగా ప్రమోట్ చేశారు. ఈ మూవీ టాలీవుడ్ లో ట్రెండ్ సెట్టర్ అయ్యింది.ఇక ఉప్పెన మూవీకి మైత్రీతో పాటు ఒక ప్రొడ్యూసర్ గా ఉంటూనే స్క్రీన్ ప్లే డైలాగ్స్ అందించి బుచ్చిబాబుని దర్శకుడిగా పరిచయం చేసి వంద కోట్ల రికార్డుని అందుకున్నాడు. ఆ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ లో కూడా ఉప్పెన 100 కోట్లు కలెక్ట్ చేస్తుందని నమ్మకంగా చెప్పాడు.అలాగే సాదించింది కూడా. దసరా సినిమాతో మరో శిష్యుడు శ్రీకాంత్ ఒదేల దర్శకుడిగా పరిచయం వంద కోట్ల కలెక్షన్స్ సాదించిన బ్లాక్ బస్టర్ హిట్ ని నిర్మాతకి ఇచ్చాడు. ఇదిలా ఉంటే కార్తిక్ దండు దర్శకుడిగా విరూపాక్ష మూవీ తాజాగా ప్రేక్షకుల ముందుకి వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది.ఈ మూవీ కూడా వంద కోట్ల గ్రాస్ దాటినట్లు తాజాగా పోస్టర్ రిలీజ్ చేసి కన్ఫర్మ్ చేశారు. ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే డైలాగ్స్ సుకుమార్ అందించారు. అలాగే నిర్మాణ భాగస్వామిగా కూడా ఉన్నారు. అయితే ఉప్పెన విరూపాక్ష సినిమాలు వంద కోట్ల గ్రాస్ దాతకపోయిన నెంబర్స్ చూపించారనే వారు ఉన్నారు.అయితే ఆ స్థాయిలో కలెక్షన్స్ సాధించడం అంటేనే గ్రేట్ అచీవ్ మెంట్ అని చెప్పాలి. ఏది ఏమైనా ఇప్పుడు సుకుమార్ తో పాటు తన శిష్యులకి కూడా ఇప్పుడు నిర్మాతల నుంచి మంచి డిమాండ్ ఉంది. సుకుమార్ టీమ్ అంటే వంద కోట్ల ఫిగర్ ని ముందుగానే ఊహించుకుంటున్నారు. మరి ఈ ఇమేజ్ ని సుకుమార్ ఎంత వరకు కొనసాగిస్తారు అనేది చూడాలి.

## పవర్ స్టార్ రెమ్యునరేషన్ 150 కోట్లు?

సౌతిండియాలో అత్యధిక పారితోషికం అందుకునే నటుడు ఎవరు? అంటే ప్రభాస్ - రజనీకాంత్ అంటూ ఇంతకుముందు రకరకాల కథనాలొచ్చాయి. కానీ ఈ జాబితాలో మరొక పేరు కూడా చేరింది. ఆ హీరో ఎవరు? అంటే... తమిళ పవర్ స్టార్ విజయ్. ఇలయదళపతిగా సుప్రసిద్ధుడైన విజయ్ నటించిన ప్రతి సినిమా హిట్టు టాక్ తెచ్చుకుంటే చాలు.. సుమారు 200 కోట్లు వసూలు చేస్తున్నాయి. దీంతో అతడు తమిళ ఇండస్ట్రీలోనే అత్యంత భారీ పారితోషికం అందుకునే హీరోగా ఎదిగాడని కథనాలొస్తున్నాయి.దక్షిణాదిలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న నటుల్లో విజయ్ ఒకరన్నది నిజం. నిజానికి రజనీకాంత్ తీసుకునే రెమ్యూనరేషన్ కంటే ఎక్కువ. కానీ రూ. 150 కోట్ల పారితోషికం అనేది సౌత్ ఇండస్ట్రీల్లో ఎక్కడా లేదు. దక్షిణాదిన ఏ నటుడికీ అంత డబ్బు చెల్లించలేరు. 60-70 కోట్లకు చేరువలో విజయ్ అందుకుంటున్నాడని విశ్లేషిస్తున్నారు. విజయ్ పారితోషికంపై వచ్చేవన్నీ అసత్య ప్రచారాలే. అతడు తన స్టార్ పవర్ ని నిరూపించుకోవడానికి ఎప్పుడూ విపరీతమైన మొత్తాన్ని నిర్మాతల నుంచి వసూలు చేయడు! అని దక్షిణాదికి చెందిన ఒక ప్రముఖ నిర్మాత చెప్పారు.ఎ-లిస్టర్ స్టార్ల రెమ్యునరేషన్



విషయంలో కొన్ని స్వార్థపూరిత శక్తులు తరచుగా ఎగ్జాగరేట్ చేస్తుంటాయి. మార్కెట్ లో స్టార్ ని పెద్దగా కనిపించేలా చేయడానికి అలా కొందరు ప్రచారం సాగిస్తారు. అయితే ఇలాంటి లూజ్ టాక్ వల్ల సినిమా బిజినెస్ ఎకనామిక్స్ దెబ్బతింటుందని ఆయన విశ్లేషించారు. ఒఉా ఎంటర్ టైన్మెంట్ నిర్మించే తదుపరి చిత్రానికి విజయ్ కు 150 కోట్ల రూపాయలు చెల్లించనున్నారన్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని చివరికి కన్ఫామ్ అయింది. కొంత విచక్షణతో కూడిన విచారణలో ఈ సంఖ్యను బాగా పెంచి తప్పుడు ప్రచారం చేసారని వెల్లడైంది.

## జైలర్ ప్రమోషన్స్ హైదరాబాద్ ని లైట్ తీస్కున్నారా?

రజనీకాంత్ నటించిన 'జైలర్' షూటింగ్ చివరి దశకు చేరుకుంది. అయితే ఇప్పటికే ఈ చిత్రంలో కథానాయకుడిపై పోర్షన్ లను దర్శకుడు పూర్తి చేసారు. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన 'జైలర్' ఆగష్టు 10 న విడుదల కానుందని కొన్ని వారాల క్రితం అధికారిక ప్రకటన వెలువడింది. ఇప్పుడు ఈ చిత్రం ఆడియో లాంచ్ ఈవెంట్ కి సంబంధించిన తాజా అప్ డేట్ అందింది. జైలర్ నిర్మాతలు సినిమా విడుదలకు ముందు ఈ చిత్రానికి సంబంధించిన గ్రాండ్ ఆడియో లాంచ్ ని ప్లాన్ చేసారు. జూలై మూడవ లేదా నాల్గవ వారంలో తేదీని లాక్ చేయనున్నారని తెలిసిందిసన్నాహాలు ఇప్పటికే ప్రారంభించారు. చెన్నై - జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆడియో ఈవెంట్ అత్యంత భారీగా జరగనుంది. ఇక్కడ గతంలో అనేక తమిళ సినిమాల ఆడియో ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ ఈవెంట్ ను మరింత గ్రాండ్ గా చేయడానికి ఈవెంట్ కోసం ప్రధాన తారాగణం సహా సిబ్బందిని తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేశారు. ఈ చిత్రంలో మోహన్ లాల్- శివ రాజ్కుమార్- సునీల్- జాకీ ష్రాఫ్- రమ్యకృష్ణ- తమన్నా- వసంత రవి- రెడిన్ కింగ్స్లీ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఆడియో లాంచ్ కి పలు పరిశ్రమల నుండి తారలు రానున్నారు. అభిమానులను వెర్రెక్కించేంత భారీగా ఈవెంట్ ని ప్లాన్ చేస్తున్నారని సమాచారం.చెన్నైలో రజనీకాంత్ సమక్షంలో భారీగా ఆడియో లాంచ్ ఈవెంట్ ని ప్లాన్ చేసిన జైలర్ టీమ్ ఇటు హైదరాబాద్ లోను అలాంటి ఒక ఈవెంట్ ని నిర్వహిస్తుందా? ఇక్కడ మార్కెట్లో మూవీపై అంతగా బజ్ లేకుండా పోయినందుకు తెలివైన ప్రచార ఎత్తుగడను అనుసరిస్తున్నారా? లేదా? అన్నది వేచి చూడాలి



ఎమ్మిగనూరు, మే 20విభారె న్యూస్ : బహుజన సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 11న ఆదివారము ఎమ్మినూరు పట్టణంలోని కుర్ని కళ్యాణమండపంలో జరుగు బీసీ గర్జన సభను విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ జిల్లా అధ్యక్షులు జై రాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎర్రన్న జిల్లా నాయకులు బోయ గుడిసె చంద్రన్న జిల్లా ఉపాధ్యక్షులు సామేలు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రవికుమార్ లు పిలుపునిచ్చారు శనివారము ఎమ్మిగనూరు నియోజకవర్గం మరియు మంత్రాలయం నియోజకవర్గం అధ్యక్షులు నాగరాజు, మోహన్ కుమార్ అధ్యక్షతన

# బీఎస్పీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరులో జూన్ 11న జరుగు బీసీ గర్జన సభను జయప్రదం చేయండి


## బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు బిఎస్పీ తోనే సాధ్యం

స్థానిక శివ సర్కిల్ నందు ఉన్న బి ఎస్ పి కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం ప్రాంతీయ కార్యాలయం నందు బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు అనంతరం పట్టణంలోని స్థానిక బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీసీ గర్జన సభకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మిగనూరులో జూన్ 11న జరిగే బీసీ గర్జన సభకు ముఖ్య అతిథులుగా బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు బక్క పరంజ్యోతి గారు మరియు రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్ జె మల్లికల్ గారు మరియు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్టు వారు తెలిపారు బహుజన్ సమాజ్ పార్టీ బీసీలకు చట్టసభలైన అసెంబ్లీ మరియు పార్లమెంటు నియోజకవర్గం లలో రాజకీయ రిజర్వేషన్లు కల్పించడం ద్వారా రాజకీయ సమానత్వాన్ని సాధించే లక్ష్యంగా కృషి చేస్తున్నదని గుర్తు చేశారు. బిఎస్పి వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షిరాం పోరాటపలితంగా దేశంలో మండల్ కమిషన్ ఏర్పాటు చేయడమే కాకుండా బీసీలకు స్థానిక సంస్థలైన ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ మరియు మున్సిపాలిటీ స్థానాలలో బీసీలకు 27% రాజకీయ రిజర్వేషన్లను అమలు చేయడం జరిగింది అన్నారు. మాన్య శ్రీకాంత్ మరణానంతరం బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహెన్జీ కుమారి మాయావతి బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించేందుకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి బీసీ జనాభాను లెక్క పెట్టాలని పోరాటం చేస్తున్నారని అన్నారు అన్నారు. బెహన్ కుమారి మాయావతి గారి ఆదేశాల మేరకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బక్కాపరంజ్యోతి గారు రాబోయే 2024 అసెంబ్లీ ఎన్నికలలో




బీసీలకు రాష్ట్రంలో 100 సీట్లు కేటాయించడమే కాకుండా ప్రజలు బిఎస్పీని గెలిపిస్తే రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించడం జరిగిందని తెలిపారు. కావున బిసి సోదరులారా కర్నూలు జిల్లాలోని ఏడు అసెంబ్లీ స్థానం లలో బీసీ లు అధికంగా ఉన్న నియోజకవర్గం లలో బీసీలకే అసెంబ్లీ స్థానాలు కేటాయించడం ద్వారా బీసీలకు తగిన ప్రాధాన్యతను కల్పించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జూన్ 11న ఎమ్మిగనూరులోని కుర్ని కళ్యాణ మండపం నందు జరిగే బీసీ గర్జనకు వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎద్దుల నాగేష్ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్ బంగారప్ప ఉపాధ్యక్షులు ప్రసాద్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈరేష్, బివియఫ్ చంద్ర, ఎమ్మిగనూరు మండలం ఇంచార్జ్ బోయ మహేంద్ర మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ లక్ష్మన్న మంత్రాలయం నియోజకవర్గం కార్యదర్శి యాకోబు మంత్రాలయం నియోజకవర్గం కోశాధికారి కాజా తదితరులు పాల్గొన్నారు.

# శిల్పా నగరంలో మురుగునీటి కాలువల ప్రక్షాళన



: నంద్యాల మా ప్రతినిధి మే 20 విభారె న్యూస్ :-రాబోవు వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని శిల్పా నగరంలో ఎటువంటి అసౌకర్యము కలగరాదనే ఉద్దేశంతో అధికారుల ముందు చూపు తో 22 వ వార్డు పరిధిలోని శిల్పా నగరంలో ఎన్నో రోజులుగా అపరిష్కృతంగా ఉన్న మురుగునీటి కాలువల పూడికతీత పనులను అధికారులు దగ్గరుండి పర్యవేక్షించారు. . మురుగు నీటిపారుదలకు సంబంధించి కీలకమైన సమస్యలైన మోరిలలో ఉన్న పైపు ల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా రాబోవు వర్షాకాలానికి తగ్గట్టుగా ఉన్న అన్ని మురుగునీటి కాలువలను పూడికతీత తీయించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టిన మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి కి . శానిటేషన్ సూపర్వైజర్ లక్ష్మినారాయణ కు సచివాలయ సిబ్బంది కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు . మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ శిల్పా నగరంలో ఉన్న ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పరిసరాల శుభ్రతను దృష్టిలో ఉంచుకొని కాలువలపై అక్రమ కట్టడాలు నిర్మించకుండా, చెత్తను కాలువలలో వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని తగు సూచనలు చేశారు



# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం

## డోన్ డిప్యూటి తహాశీల్దార్ పి.మధు సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి



నంద్యాల మా ప్రతినిధి మే 20 విభారె న్యూస్ :-మే 20 న మన దేశ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ బిపిన్ చంద్రపాల్ గారి వర్ధంతి సందర్భంగా మరియు స్వాతంత్ర్య సమరయోధులు ఆంధ్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణం లో ఎమ్మార్వో కార్యాలయం నందు సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ పి. మధు అధ్యక్షతన మే 20 న మన దేశ స్వాతంత్ర్యసమరయోధులు వర్ధంతులను పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించి వారిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బి. మధు సుధాకర్ డిప్యూటి తాసిల్దార్ రీసర్వే, జి. జాకీర్ హుస్సేన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్, కే.వి. ఉపేంద్ర జూనియర్ సహాయకులు, వీఆర్వోలు, అటెండర్ వలి ,ఎమ్మార్వో అఫిస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డోన్ డిప్యూటీ తహశీల్దార్ పి. మధు,సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని డిప్యూటీ తహశీల్దార్ పి. మధు, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# జాగరణ. దీక్షను. జయప్రదం. చేయండి

## బొజ్జా దశరథ రామిరెడ్డి సాగునీటి సాధన సమితి అధ్యక్షులు



నంద్యాల మా ప్రతినిధి మే 20 విభారె న్యూస్ :-రాయలసీమ అభివృద్ధితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాగ్రాభివృద్ధి సాధన అన్న విషయాన్ని విస్మరించి, తమ రాజకీయ, ఆర్థిక పురోగతికి ప్రాధాన్యతనిస్తున్న ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు అమరావతి లేదా విశాఖ జపం చేస్తున్నారని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ధ్వజమెత్తారు.సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 7 వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 31 న జరుగనున్న సిద్దేశ్వరం జల జాగరణ దీక్ష సందర్భంగా శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో రాయలసీమ సాగునీటి సాధన సమితి తిరుపతి కన్వీనర్ మాంగాటి గోపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూ.రాయలసీమ అభివృద్ధికి రాయలసీమ సమాజం చైతన్యంతోనే సాధ్యమని, ఆ దిశగా రాయలసీమ సమాజలో నిస్తేజంగా ఉన్న అనంత శక్తిని జాగృతం చేయడానికి జాగరణ దీక్ష చేపట్టామని వివరించారు.రాయలసీమ అభివృద్ధి చేస్తామని రాయలసీమ సమాజాన్ని ఊహల పల్లకిలో ఊరేగిస్తున్న గత, ప్రస్తుత ప్రభుత్వాల చర్యలను ప్రతి రాయలసీమ వాసి నిశితంగా గమనించాలని కోరారు.గత ప్రభుత్వం పట్టిసీమ పూర్తి అయిన వెంటనే ఆదా అయిన కృష్ణా జలాలు రాయలసీమకే అని ఊరించి, ఆ ప్రాజెక్టు పూర్తి అయినప్పటికి ఆ నీటిని రాయలసీమ ప్రాజెక్టులకు కేటాయించలేదని విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వం శ్రీబాగ్ ఒడంబడికను గౌరవిస్తామంటూ, న్యాయ రాజధాని కర్నూలు అని ప్రకటించి ఆ దిశగా న్యాయ విభాగాలకు సంబంధించిన కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయం కర్నూలులో ఏర్పాటు చేస్తామని రాయలసీమ సమాజాన్ని మభ్య పరిచి, తమ ఆర్థిక, రాజకీయ కేంద్రమైన విశాఖపట్నానికి ఈ కార్యాలయాలను తరలిస్తున్నారని విమర్శించారు.ఈ నేపథ్యంలో రాయలసీమ హక్కుల అమలుకు పాలకులపై ఒత్తిడి పెంచే దిశగా మే 31 సాయంత్రం 6 గంటల నుండి జూన్ 1 ఉదయం 10 గంటల వరకు నిర్వహించే సిద్దేశ్వరం జల జాగరణ దీక్షలో ప్రతి రాయలసీమ వాసి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులు శివశంకరరాజు, భాస్కర్, శ్రీనివాసరెడ్డి, విద్యార్థి నాయకులు ఉత్తరాది విజయ్, సమితి ప్రచార కార్యదర్శి నిట్టూరు సుధాకర్ రావు, కే ఎస్ .రాజు ,పి జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక స్వేచ్ఛను హరించిన వైసీపీ ఎంపీ అనుచరుల పై-తీవ్రంగా ఖండించిన ఎస్ ఎమ్ డి రఫీ. పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు



నంద్యాల మా ప్రతినిధి మే 20 విభారె న్యూస్ :- వైసిపి ఎంపి అవినాష్ రెడ్డి అనుచరులు విలేఖర్లు, మీడియా వాహనం పై దాడి చేయడాన్ని పి.డి.ఎస్.యు ఉమ్మడి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం నాడు విలేకరుల సమావేశంలో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ మాట్లాడుతూ కడప ఎంపి అవినాష్ రెడ్డి నిన్నటి రోజున హైదరాబాద్లో సిబిఐ కోర్టుకు హాజరు కాకుండా తిరిగి వెళ్తున్న సందర్భంలో వారిని అనుసరిస్తున్న టివి ఛానెల్ వాహనంపై ఆయన అనుచరులు రాళ్ళతో దాడి చేసి విలేఖరిని గాయపరిచినట్లుగా వార్తలు వచ్చాయని . మీడియా స్వేచ్ఛను హరించే విధంగా అధికార పార్టీ అనుచరులు దాడులకు పాల్పడడం అప్రజాస్వామికం. అది అరాచకానికి దారి తీస్తుందని . మీడియా స్వేచ్ఛను హరించే చర్యలకు పి.డి.ఎస్.యు విద్యార్థి సంఘం వ్యతిరేకం. ఈ ఘటనపై వెంటనే స్పందించి దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రించాలని కోరారు .

# ఆవోపా ఆధ్వర్యంలో 2023 సంవత్సరమునకు గాను వాసవి మాత ప్రతిభా అవార్డులు.

ఎమ్మిగనూరు మే 20 విభారే న్యూస్.ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధి (ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలాలు) లోని ప్రతిభావంతులైన ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు వాసవి మాత ప్రతిభా అవార్డులను గత 7 సంవత్సరాల నుండి ప్రోత్సాహక బహుమతులను అందివ్వడం జరుగుతుంది. అందులో భాగంగానే 2022 - 23 విద్యా సంవత్సరానికి గాను 10 వ తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన మొదటి ఐదు మంది విద్యార్థులకు బహుమతులు ఇవ్వబడును. బీటెక్ లో మొదటి ఐదు మంది విద్యార్థులకు, ఎంబీబీఎస్ సీటు పొందిన వారికి, నీట్ ఐఐటి లలో సీటు పొందిన వారికి, పీజీ, మెడిసిన్ సీటు పొందిన వారికి, సీఏ పూర్తి చేసిన వారికి తదుపరి కార్యక్రమంలో ప్రతిభా అవార్డులు ఇవ్వబడును. అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు ఫారం తో పాటు మార్కుల జాబితా నకలను (జిరాక్స్), విద్యార్థి పాస్పోర్ట్ సైజ్ ఫోటో ను జతపరిచి 22వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటల లోపు క్రింది చిరునామాలలో అందజేయగలరు. దరఖాస్తు లభించు స్థలము:1. శ్రీ సాయిరాం టెక్స్టైల్స్, మున్సిపల్ బిల్డింగు.సెల్ నెంబరు: 9440595593.2. శ్రీ దేవకి గార్మెంట్స్, సిండికేట్ బ్యాంకు ఎదురుగా.సెల్ నెంబరు: 9885956357.ఎంపిక కాబడిన విద్యార్థులకు వాసవి మాత ప్రతిభా అవార్డుల కార్యక్రమం రోజున డాలర్లు, ప్రశంసా పత్రాలు అందజేయబడును.అవోపా గౌరవ అధ్యక్షులు ప్రతాప్ ఉరుకుందయ్య శెట్టి, అధ్యక్షులు ప్రతాప్ శ్రీకాంత్, ఆర్థిక కార్యదర్శి దేవకీ వెంకటేష్, చీఫ్ కన్వీనర్ తులసి వెంకట సత్యనారాయణ, కార్యదర్శి నామ రాఘవేంద్ర, కార్యవర్గ సభ్యులు వీరందరి ఆధ్వర్యంలో ప్రతిభా అవార్డుల కార్యక్రమం నిర్వహించబడును.

# టిడిపి నాయకుల అనుచిత వ్యాఖ్యల పై నిరసన ర్యాలీ

## మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా..



నంద్యాల మా ప్రతినిధి మే 20 విభారె న్యూస్ :-మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్రజాస్వామిక, అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తూ పేద,బడుగు, బలహీన వర్గాల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యాఖ్యానించడం తగదని, ఎంతో దారుణమని చంద్ర బాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నమని మున్సిపల్ చైర్ పర్సన్ మా బన్నీసా పేర్కొన్నారు. పేదలకు ఇల్లిస్తే సామాజిక అసమానత్వంమని,స్మశానాలతో పోల్చడం దురదృష్టకరం అన్నారు. చంద్ర బాబు నాయుడు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ శనివారం స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి గృహం నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో శ్రీనివాస సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. .ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ మా భున్నిసా మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే సామాజిక అసమానత్వం వస్తుందని, పేదలకు పంపిణీ చేసే సెంటు స్థలాన్ని స్మశానాలతో పోల్చడం చంద్రబాబు నాయుడు దురహంకారానికి నిదర్శనం అన్నారు. చంద్ర బాబు వ్యాఖ్యలు ఇది ఎంతో దురదృష్టకరమన్నారు. చంద్రబాబు నాయుడు అహంకారపూరిత వ్యాఖ్యలు చేయడం తగదు అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల సొంతింటి కల నెరవేరుస్తూ ఇళ్లస్థలాలను పంపిణీ చేస్తున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు మాటలు కుల అహంకారం పెత్తందారీ మనస్తత్వానికి ప్రతిక అని మండిపడ్డారు. పేదలకు అందించే ఒక సెంటు భూమి స్మశానంలా కనబడుతుందని చెప్పడం పేద, బడుగు, బహీన వర్గాలను కించపరిచినట్లే అన్నారు. పేదల కష్టాలు కలలు చంద్రబాబునాయుడు తెలుసుకోవాలన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వ లేక కుట్రలు, కుతంత్రాలు చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల మనోభావాలను కించపరుస్తూ వ్యాఖ్యానించడం ఎంతో దారుణం అన్నారు. పేదల ఓటు బ్యాంకు కోసం రాజకీయాలు చేస్తూ, అధికారం వచ్చిన తర్వాత వారి సంక్షేమం పట్టించుకోకుండా అవమానించడం తగదన్నారు. రాబోవు కాలంలో పేద, బడుగు బలహీనవర్గాలు చంద్రబాబు నాయుడును అదే స్మశానంలో నిలబెడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళ రెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు, ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ వర్గాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఆలయు సంప్రోక్షణ, ధ్వజస్తంభ ఉపరి పీఠ కలశ స్థాపన.

ఎమ్మిగనూరు మే 20 విభారె న్యూస్. పట్టణంలోని కోట వీధిలో ఉన్న శ్రీ కోట ఆంజనేయ స్వామి దేవాలయంలో 24.05.2023 బుధవారం రోజు దేవాలయంలో ఆలయ సంరక్షణ, ధ్వజస్తంభ ఉపరి పీఠ కలశ స్థాపన జరుగును. ఇందుకు 22.05.2023 సోమవారం నుండి 24.05.2023 బుధవారం వరకు విశేష పూజలు నిర్వహించబడును. పూజా కార్యక్రమాలన్నీ బ్రహ్మశ్రీ విజయు భాస్కర శాస్త్రి, వి. లక్ష్మి నరసింహ శాస్త్రి బ్రహ్మత్వమున,బి.విష్ణు వర్ధన శాస్త్రి ఆచార్యత్వమున, బి.వి.రంగా శాస్త్రి సుందరకాండ పారాయణం , శ్రీధర స్వామి జపత్వమున, వేద బ్రాహ్మణ జపత్వమున పూజా కార్యక్రమాలు అన్నియు నిర్వహించబడును. మూడు రోజులు భక్తాదులు అందరూ విరివిగా పాల్గొని ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ అర్చకులు వి. విజయభాస్కర శాస్త్రి కోరారు.

# నంద్యాల లో ఆర్. ఆర్. ఆర్ సెంటర్ ప్రారంభం.

నంద్యాల మా ప్రతినిధి మే 20 విభారె న్యూస్ :- నంద్యాల బస్టాండ్ ఎదురుగా శనివారం నాడు ఆర్. ఆర్. ఆర్. సెంటర్ ను మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి. శానిటేషన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ 2.0 లో భాగంగా మేరీ లైఫ్ మేరీ స్వచ్ఛ్ షహర్ అనే కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం తో స్వచ్ఛ నంద్యాల లో ప్రజలను భాగస్వాములను చేస్తూ నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఆర్ఆర్ఆర్ సెంటర్ అనగా రెడ్యూస్,. - రియూస్, -రీసైకిల్ "సెంటర్ ని ప్రారంభించడం జరిగిందన్నారు . ప్రజలందరూ దీనిలో భాగంగా మీరు వీటితో ఉపయోగం లేదు అనుకునే రీసైకిల్ ప్రక్రియకు పనికివచ్చే వస్తువులు అనగా పాత పుస్తకాలు , పాత దుస్తులు, పాత ప్లాస్టిక్ సామాన్లు, పాత ఇనుప వస్తవులు, మరియు పాత వంట సామగ్రి ఆర్ ఆర్ ఆర్ సెంటర్ నందు జమ చేసి మేరా లైఫ్ మేర షహెర్ లో బాధ్యతాయుత భాగస్వాములు కాగలరని కోరారు , నంద్యాల ప్రజలందరూ రీసైకిల్ ప్రక్రియకు పనికివచ్చే




వస్తువులను వీధుల చివర, కాలవలయందు చేరనికుండా ఆర్ఆర్ఆర్ సెంటర్ కు జమ చేసి పరిశుభ్ర నంద్యాల సాధించటం లో పాలుపంచుకోవాలని సూచించారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190